మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



శుక్రవారం | 5 | జనవరి | 2018 పేజీలు : 16

ఉస్మాన్ నగర్ రైతులకు పరిహారం అందజేత

- రూ 22.50 కోట్ల చెక్కుల పంపిణీ
- 68 మంది రైతులకు పరిహారం అందజేత
- రైతులకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

- వివరాలు 2లో..



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

జనంలోకి దూసుకెళ్తున్న "మనం"

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా "మనం"

నిజాలను నిర్భయంగా రాస్తు, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలుస్తు ఏకదాటిగా "మనం" పత్రిక ప్రజల్లోకి దూసుకెళ్తుందని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ రాజమణిమురళీధర్‌యాదవ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కొనియాడారు. గురువారం స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ ఛాంబర్‌లో "మనం" దినపత్రిక నూతన సంవత్సర కాలమానిని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం దినపత్రిక అనతికాలంలోనే ప్రజల మన్ననలను పొందగలిగిందని కొనియాడారు.

- అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా "మనం" పత్రిక
- నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రిక
- జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ రాజమణిమురళీధర్‌యాదవ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నూతన సంవత్సరం కాలమానిని ఆరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్, సంగారెడ్డి ఎమ్మెల్యే

సంగారెడ్డి, జనవరి 4, మనం న్యూస్: ఈ పత్రిక నిజాలను నిర్భంయంగా రాస్తు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేయడం అభినందనీయం అన్నారు. రాబోయే రోజుల్లో ఈ పత్రిక దిన దినాభివృద్ధి చెందాలని వారు అకాంక్షించారు. ప్రజసమస్యలపై కథనాలు వ్రాస్తు నాయకులకు, అధికారుల దృష్టికి తెస్తూ సమస్యలను పరిష్కరింపచేస్తుందని అందుకే ప్రజలు మనం ను అంతగా ఆదరిస్తూన్నారని అన్నారు. నేటి కాలంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా పత్రికలు కృషిచేయాలన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బంగారు తెలంగాణకు బాటలు వెస్తూ ముందుకు పోతున్నారని వారు కొనియాడారు. అలాగే తెలంగాణ ప్రజలందరికి -మిగతా 2లో..

కలగా మిగిలిన కళాశాల!

ఉన్నత చదువులకు దూరం

- పది చదువుతోనే సరిపెట్టుకుంటున్న వైనం
- పేద విద్యార్థులకు శాపం
- రేగోడ్‌లో కళాశాల ఏర్పాటు చేయాలని తల్లిదండ్రుల విన్నపం
- నేతల మాటలు నీటి మాటలుగా మారాయి



రేగోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

రేగోడ్ , జనవరి 4 , మనం న్యూస్ : ఉన్నత చదువులు ఉన్నోళ్లకే పరిమితమవుతున్నాయి.ప్రభుత్వ కళాశాల విద్య పేదలను వరించడం లేదు.ఆర్థికంగా భాగా ఉన్నవారు ప్రైవేటును ఆశ్రయిస్తు ఉంటే గత్యంతరం లేని పరిస్థితుల్లో -మిగతా 2లో..

అమీన్పూర్, కిష్టారెడ్డిపేట టీఆర్ఎస్ నాయకులు

గోవాలో అరెస్ట్

- అటెమ్ట్ టూ మర్డర్ కేసులో జైలుకు
- దాడికి తెగబడ్డ టీఆర్ఎస్ నాయకులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు
- కోర్టులో హాజరుపరచనున్న గోవా పోలీసులు

- వివరాలు మెయిన్‌లో..



మృతి చెందిన వెంకటి

ప్రమాదవశాత్తు బావిలో పడి

వ్యక్తి మృతి

- వివరాలు 2లో..

అప్పుల బాధతో

యువ రైతు ఆత్మహత్య

- మృతుడికి ఇద్దరు పిల్లలు
- రోదిస్తున్న కుటుంబ సభ్యులు

- వివరాలు 2లో..





శుభాకాంక్షలు తెలుపుతున్న కేటీఆర్

ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకంక్షలు తెలిపిన

మంత్రి కేటీఆర్

- **ప్రజలకు మరింత సేవ చేయాలని సూచన**
- **పార్టీ అభివద్ధికి కృషి చేయాలని ఆదేశాలు**
- **యువజన విభాగం మరింతగా బలోపేతం చేయాలన్న కేటిఆర్**

జిన్నారం న్యూస్ (04 మనం న్యూస్)16 : రాష్ట్ర టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు మంత్రి కేటిఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును అభినందించి, పార్టీ అభివద్ధికి అహర్నిశలు కషి చేయాలని, యువజన విభాగాన్ని మరింతగా బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల టిఆర్ఎస్ నాయకులు వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

జనంలోకి దూసుకెళ్తున్న ''మనం''

మొదటి పేజీ తరువాయి...........

24 గంటల విద్యుత్‌ను అందించడంలో సఫలికృతమైనారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతాంగాన్ని అదుకోవడంలో తెరాస ప్రభుత్వందే పైచేయని అన్నారు. మహిళా అభిద్యయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని వర్గాల ప్రజలను అదుకునేందుకు పలు సంక్షేమపథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షదాయకం అని కొనియాడారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం కృతనిచ్చయంతో ఉందన్నారు.

–పత్రికలు ప్రజలకు చుక్కనిగా పనిచేయాలి
–''మనం'' పత్రిక సమస్యలు దృష్టికి తేవడంలో ముందంజ
–జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

మనం పత్రిక ప్రజసమస్యలు అధికారుల దృష్టికి తేవడంలో ముందంజలో ఉందని, నేటి సమాజంలో పత్రికలు ప్రజలకు చుక్కనిగా పనిచేయాలని జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన ''మనం'' దినపత్రిక నూతన సంవత్సరం కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువతను పెడదారి పట్టకుండ మంచి మార్గంలో పయనించే విధంగా పత్రిక కథనాలు ఉండాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా పౌరసంబంధాలశాఖాధికారిణి యామిని, ఎపిఆర్ఓ విజయలక్ష్మిలు కలెక్టరేట్‌లోని తమ ఛాంబర్‌లో ''మనం'' దినపత్రిక కలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మనం దినపత్రిక జిల్లా న్యూస్ బ్యూరో వై. ప్రభాకర్, అర్‌సి ఇంఛార్జ్ ఎం. అశోక్‌బాబు, మీడియా ప్రతినిధి నర్సింహారెడ్డి, విలేకర్లు నర్సింలు, మల్లేశం, కుమార్, సర్క్యులేషన్ ఇంఛార్జీ బి. విఠల్, అపరేటర్ ఎం. రవికుమార్, ఫొటో గ్రాఫర్ కె. సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు సన్మానిస్తున్న ''మనం'' పత్రిక సిబ్బంది, కాలమానికి ఆవిష్కరిస్తున్న డిపిఆర్ఓ, అపిఆర్ఓ, ''మనం'' సిబ్బంది

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

వెల్దుర్తి , జనవరి 4 , మనం న్యూస్: మండల కేంద్రమైన వెల్దుర్తిలో కొప్పుల పల్లి గ్రామానికి చెందిన పాంబండ రాములు (33) మితిమీరిన అప్పుల భాద భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తమకు ఉన్న రెండు ఎకరాలలో భూమిలో బోర్లు వేసిన అప్పులు తీర్చలేక ఉరి వేసుకున్నాడని మృతుడి బార్య రజిత తెలిపారు.రాములుకు ఇద్దరు పిల్లలు కలరు . మృతుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాశమైలారం అరబిందో పరిశ్రమలో

డ్రైవర్ అనుమానాస్పద మృతి

పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్): పాశమైలారం అరబిందో పరిశ్రమ యూనిట్ 5 లో ట్రాక్టర్ డ్రైవరు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన మోహన్ రెడ్డి (35) ముత్తంగి గ్రామంలో నివాసముంటూ ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో పాశమైలారం అరబిందో యూనిట్ ఫైవ్ లో పరిశ్రమల లోపలనుంచి బయటకు పరిశ్రమకు చెందిన స్క్రాపు తదితర వాటిని తరలిస్తున్నాడు. మోహన్ రెడ్డి పరిశ్రమలోనే అనారోగ్యానికి గురయ్యాడని అరవింద యజమాన్యం తెలుపుతూ మోహన్ రెడ్డిని సిటీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించింది. అయితే అక్కడ మోహన్ రెడ్డి మృతి చెందాడని పరిశ్రమ యజమాన్యం చెబుతుండగా పరిశ్రమలో మృతిచెందిన మోహన్రెడ్డిని చికిత్స పేరుతో ఆస్పత్రికి తరలించి యజమాన్యం నాటకాలాడుతుందని పరిశ్రమలో కెమికల్ ప్రభావం వల్లే మోహన్ రెడ్డి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అనగా పరిశ్రమ యజమాన్యం కుటుంబ సభ్యులకు 30 వేలు ఇవ్వటానికి ముందుకొచ్చిందని యజమాన్యం తప్పు లేకుంటే ఇందుకు బేరసారాలు ఆడుతున్నారని లక్దారం ఉపసర్పంచ్ మల్లేష్ ప్రశ్నించారు. మృతుని కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని అలాగే పరిశ్రమ యాజమాన్యంపై పోలీసులు కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉస్మాన్ నగర్ రైతులకు పరిహారం అందజేత

రామచంద్రాపురం న్యూస్ (04 మనం న్యూస్) : రామచంద్రాపురం మండలం ఉస్మాన్ నగర్లో ప్రభుత్వం ఐటి పార్కును ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి గతంలో రైతుల నుంచి ప్రభుత్వం భూములను కొనుగోలు చేసింది. దాదాపు 68 మంది రైతులు ఐటి పార్కు కోసం తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చారు. ఐటి పార్కు కారణంగా భూములు కోల్పోయిన 68 మంది రైతులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిలు పరిహారం అందించారు. 68 మంది రైతులకు దాదాపు 22.50 కోట్ల రూపాయల చెక్కులను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండగా నిలుస్తున్నారని, వ్యవసాయానికి అధిక ప్రాధన్యత ఇస్తున్నారని తెలిపారు. అందుకోసంమే ముఖ్యమంత్రి వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంట్ను అందిస్తున్నారని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి అన్నదాతలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాదగిరి యాదవ్, ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఎంపిడిఓ సుధీర్, కార్పోరేటర్ తొంట అంజయ్య, సర్పంచ్ కల్పన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ డోకూరి రామ్మోహన్ రెడ్డి, నర్సింహా, శ్యామరావు తదితరులు పాల్గొన్నారు

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

వెల్దుర్తి , జనవరి 4 , మనం న్యూస్:

ట్రాక్టర్‌తో భూమిని చదును చేస్తుండగా ప్రమాదవ శాత్తు పాత భావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.మానేపల్లి గ్రామానికి చెందిన వెంకటి (41) తనకున్న 20 గుంటల భూమిని చదును చేస్తుండగా ఈ సంఘటన జరిగింది.మృతుడికి ఇద్దరు బార్యలు సుగుణమ్మ , స్వరూప , ఇద్దరు కుమారులు గణేష్ , దుర్గేష్ , కూతురు అశ్వీని ఉన్నారు.మృతుడి తల్లి ఫిర్యాదు మెరకు సంఘటన స్థలానికి ఎయస్ఐలు కిషన్ నాయక్ , సూర్యలు చేరుకుని పరిశీలించి కేసు నమోదు పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కలగా మిగిలిన కళాశాల!

మొదటి పేజీ తరువాయి...........

పేద విద్యార్థులు 10వ తరగతితోనే సరిపెట్టుకుంటున్నారు.దీంతో ఉన్నత విధ్యలకు దూరమవుతున్నారు.ప్రభుత్వం , పాలకులు రేగోడ్‌లో కళాశాల విధ్యకు ప్రాముఖ్యత ఇవ్వని కారణంగా ఆశించిన స్థాయిలో ఉన్నత చదువుకు దూరమవుతున్నారు.ప్రధానంగా రేగోడ్‌లో కాలేజి లేక యువత 10 చదువులతోనే చలించుకుంటున్నారు.దూర ప్రాంతాలకు పంపించే స్థోమత లేక కొందరు పేద తల్లిదండ్రులు విధ్యార్థుల చదువు మాన్పిస్తున్నారు.మరి కొంతమంది ఆడ పిల్లల తల్లిదండ్రులు పెళ్ళిల వైపు మొగ్గు చూపుతున్నారు.దీంతో రేగోడ్ మండల విధ్యారంగం పూర్తిగా వెనుకంజలో ఉందని చెప్పవచ్చు.మనం ప్రతినిధి అందిస్తున్న ప్రత్యేక కథనం దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రేగోడ్ మండలంలో 19 గ్రామ పంచాయితీలు , 5 మదిర గ్రామాలు , 11 తాండాలు ఉన్నాయి.20 ప్రాథమిక పాఠశాలలు , రెండు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు , నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు , 1 కస్తూర్బా గాంధీ బాలికల విధ్యాలయం , 1 మోడల్ పాఠశాలలు కలిపి మొత్తం 28 పాఠశాలలు కొనసాగుతున్నాయి.ఉన్నత పాఠశాలలో 272 మంది 10 తరగతి విధ్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.దీంతో 10 పూర్తి కాగానే కొందరు ఇంటికి పరిమితమవుతున్నారు.

మోడల్ పాఠశాలే దిక్కు ...

మండల మొత్తానికి రేగోడ్ మోడల్ పాఠశాల మాత్రమే దిక్కుగా ఉంది.అది కేవలం ఆంగ్లం విద్యనభ్యసించే విధ్యార్థులకు మాత్రమే పరిమితమైంది.తెలుగు మీడియం చదువుకునే విధ్యార్థిని విధ్యార్థులకు కళాశాల విధ్యకు స్థానికంగా నోచుకొవడం లేదు.మోడల్ పాఠశాలలో పరిమితైన సంఖ్యలో చేర్చుకునే అవకాశం ఉండడంతో చాలామంది అందులో చేరే పరిస్థితి కోల్పోవాల్సి వస్తుంది.

10వ తరగతికే పులిస్టాప్ ....

స్థానికంగా కాలేజి ఏర్పాటు లేనందున రేగోడ్ మండలంలోని ఆయా గ్రామాల పేద విద్యార్థిని విధ్యార్థులు 10వ తరగతులకే పులిస్టాప్ పెడుతున్నారు.ఉచితంగా ఉన్నత విధ్య అందుబాటులోకి రాని పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు ఆడ పిల్లలను పంపించకుండా అర్ధాంతరంగా చదువు మాన్పించి పెళ్ళిల్లు చేస్తున్నారు.అలాగే యువకులు సైతం ఇతర ప్రాంతాలకు వెళ్ళి హోటళ్ళలో , ఫ్యాక్టరీలలో కార్మికులుగా పని చేసుకుంటున్నారు.మరి కొందరు వ్యవసాయం భాట పడుతున్నారు.ఇలా ఎన్నో రకాలుగా కళాశాల విధ్య అందుభాటులో లేని పరిస్థితుల్లోనే ఉన్నత విధ్యకు దూరమవుతున్నారు.వారి ఆశలకు పులిస్టాప్ పెడుతున్నారు.

నేతల మాటలు నీటి మాటలు ...

రేగోడ్‌లో కళాశాలను ఏర్పాటు చేయించే విషయంలో నేతలు ఇచ్చిన హామీలను , మాటలు కేవలం నీటి మాటలుగానే మిగిలిపోతున్నాయి.ఎన్నికలు వచ్చే సమయంలో కళాశాలలు మంజూరు చేయిస్తామని చెప్పడం వాటికి సరిపడ నిధులు మంజూరు చేస్తామని అలా తదితర వంటి గొప్పవిషయాలు చెప్పి ఓట్ల కోసం మభ్య పెడుతు తమ పని పూర్తి కాగానే విధ్యార్థులను విస్మరించడం నేతలకు అలవాటుగా మారిపోయింది.అలా విధ్యార్థులు తీవ్ర ఇబ్బందులు నేలకోవాల్సిన పరిస్థితి నెల కోంది.

దీంతో విధ్యార్థులు పది పూర్తి కాగానే నారా యణ్‌ఖేడ్ , జోగిపేట , పెద్ద శంకరంపేట , అల్లాదుర్గం తదితర ప్రాంతాల కళాశా లలకు వెళ్ళేందుకు ప్రతి నిత్యం విధ్యా ర్థులు నానా అవస్థలు పడుతూనే ఉన్నా రు.ఈ విషయాలను నేతలు , అధికారులు . ప్రజాప్రతినిదులు , నాయకులు పరిగ ణలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.రేగోడ్‌లో కలగా మిగిలిన కళాశాలను ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు , యువకులు కోరుతున్నారు.

నిజాముద్దీన్ దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే



దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్)05 : పటాన్చెరు పట్టణంలోని హజరత్ నిజాముద్దీన్ షహాద్ దర్గాను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఆయన కూరగాయల వ్యాపారస్తుల ఆధ్వర్యంలో దర్గా వద్ద నియాజ్ కార్యక్రమం నిర్వహించి, అన్నదానం చేవారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హజరత్ నిజాముద్దీన్ దర్గా వద్ద నియాజ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రతి ఏటా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి, మార్కెటింగ్ కమిటి ఛైర్పర్సన్ పుష్ప నగేష్ యాదవ్, కార్పోరేటర్ తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కష్ణ కుమార్ ను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్)07 : పటాన్ చెరు జూనియర్ కళాశా లలో అధ్యాప కులుగా దశాబ్దాకాలంగా పని చేస్తూ, పదోన్నతిపై నారాయణఖేడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్గా వెళుతున్న కష్ణ కుమార్ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్ణకుమార్ నాణ్యమైన విద్యను అందిచండంతోపాటూ, విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పుతూ ఎంతో మందిని ఉన్నత స్థితికి చేర్చారని తెలిపారు. అటువంటి అధ్యాపకులు నారాయణఖేడ్కు పదోన్నతిపై వెళ్లడం ఒకింత సంతోషంగానూ, మరోవైపు బాధగానూ ఉందని అన్నారు. జూనియర్ లెక్చరర్ల సంఘం తెలంగాణ రాష్ట్ర సహధ్యక్షులుగా పనిచేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యారన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



కోహెడ, జనవరి 04, మనం న్యూస్ః విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఫోర్ సంస్థ అధ్యక్షుడు సంగారెడ్డి అన్నారు.మండలంలోని తంగళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఫోర్ సంస్థ నోట్బుక్లు అందజేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫోర్ సంస్థ అధ్యక్షుడు సంగారెడ్డి హజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.స్టడీ అవర్స్ నిర్వహించడానికి సంస్థ నుండి ఒక వాలంటీర్ను నియమించమాని అతనికి రెండు వేల రూపాయల గౌరవ వేతనం కూడా అందజేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఆనంతరం తంగళ్ళపల్లి పాఠశాలలో గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి-శ్రీకాంత్ డిజిటల్ తరగతులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఇవో సత్యనారయణ రెడ్డి,మరాటి పోచయ్య, మధుసుధనాచారి,అక్షయ పౌండేషన్ ఛైర్మన్ రమేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న జెడ్పిటిసి

దుబ్బాక, జనవరి 4, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తో పాటు భోజనాన్ని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తుందని జెడ్పిటిసి వేల్పుల గౌతమి మహేష్ అన్నారు. గురువారం రోజున దుబ్బాక మండలం రామక్కపేట గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్లో తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు సన్నబియ్యాన్ని అం దిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్ర భుత్వ పాఠశాలలకు మంచిపేరు తేవాలన్నారు. అనంతరం 80 మంది 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్సీ కాలనీలో నెలకొన్న డ్రైనేజి పనులను ఎంపిడిఓ లక్ష్మణ్రావుతో కలిసి పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా ఉండడంతో అధికారులకు ఫోన్లో సమాచారం అందించి త్వరలోనే డ్రైనే జి సమస్యలను పరిష్కరించే విధంగా



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న చేస్తున్న దృశ్యం

చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ కామోజి భాస్కర్, ప్రిన్సిపల్ తిరుప తయ్య, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ స్టాండింగ్ మెంబర్ వేల్పుల మహేష్, గ్రామ సెక్రటరీ సతీష్, గ్రామస్థు లు చింతల రాజు, మల్లయ్య, దుబ్బయ్య తదిత రులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ సమస్యనును వెంటనే పరిష్కారించాలి

-సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించాలి

-టి. మాస్ ఛైర్మన్ జి. మల్లయ్య



సంగారెడ్డి, జనవరి 4, మనం న్యూస్ః సంగారెడ్డి పట్టణంలోని టి. మాస్ ఇంటింటి క్యాంపియన్లో భాగంగా 2 రోజుల నుండి పట్టణ ంలోని బాబనగర్ ఎల్బి నగర్, నేతజినగర్, కట్టు కొమ్ము, నలందనగర్, రాంచెంద్రారెడ్డి కాలనిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టి. మాస్ పట్టణ ఛైర్మన్ జి. మల్లయ్య మాట్లాడుతూ పట్టణంలో ముఖ్యంగా డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కించకుండా ప్రజల బాదలు పట్టించుకోకుండ మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. గత 2 నెలల నుండి రాంచెంద్రారెడ్డి కాలనిలోని చెత్తవేసి తగులబెట్టడంతో పొగతో ప్రజలు ఊపిరాడక దాదాపు 50మీటర్లకి పైగా ఆనారోగ్యానికి గురైనారు. మొత్తం పొగ ఇంటినుండి కప్పేయడంతో దగ్గ టైఫడ్, మలేరియా, వాంతులుతో ఆసుపత్రిల చు



ట్టూ ప్రజలు తిరుగుతుంటే ప్రజా పత్రినిధులు మాత్రం విహరయాత్రలకు వెళ్లారాన్నరు. ఈ కార్యక్రమంలో టి. మాస్ పట్టణ కన్వినర్, ఎం.డి. మహబుబ్ ఖాన్, బి. యాదవరెడ్డి, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇంచార్జి కమిషనర్ లక్ష్మినారాయణకు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు.

కాంగ్రెలోకి చేరిన 300 మంది విద్యార్థులు

పార్టీలోకి ఆహ్వానించిన కాటా శ్రీనివాస్ గౌడ్

అమీన్పూర్ న్యూస్ (04 మనం న్యూస్)12 :అమీన్పూర్ మండలంలోని 300 మంది విద్యార్థులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు అమీన్పూర్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాలయం క్రాస్ రోడ్స్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ రాఘవేంద్ర కాలనీ వరకు సాగింది, అనంతరం అక్కడ జరిగిన సమావేశంలో విద్యార్థులకు సర్పంచ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశ, రాష్ట్ర అభివద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. దీనిని గ్రహించిన యువత కాంగ్రెస్లోకి భారీగా వస్తుండటం చాలా సంతోషకరమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగా ణా రాష్ట్రంలో కాంగ్రెస్ తన సత్తాను చాటి, ముఖ్య మంత్రి పీఠాన్ని కైవసం చేసుకోవాడం ఖాయమని తెలిపారు. ఇందు కోసం విద్యార్థులు, యువత కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో కెఎస్జి యువ సేన సభ్యులు పాల్గొన్నారు.

హిందూ వ్యతిరేక శక్తులను అరికట్టాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి

సిద్దిపేట టౌన్, జనవరి 04, మనం న్యూస్ః కర్ణాటకలోని మంగుళూరులో భజరంగ్దళ్ కార్యకర్తలను చంపిన హిందూ వ్యతిరేక శక్తులను వెంటనే అరెస్టు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని భజరంగ్దళ్ జిల్లా కార్యదర్శి అల్లం దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటకలోని మంగుళూరులో హిందూ వ్యతిరేక శక్తులు దీపక్ అనే భజరంగ్దళ్ కార్యకర్తను అతి దారుణంగా చంపారని, దానిని విహెచ్పి సిద్దిపేట జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని నిందితులను తక్షణమే శిక్షించాలని వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని, అంతేకాకుండా విశ్వహిందూ పరిషత్, భజరంగ్దళ్ కార్యకర్తలపై ఎలాంటి దాడులు జరిగినా దేశవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటనా మంత్రి కోట నవీన్కుమార్, జిల్లా సహకార్యదర్శి కంజర్ల మహేష్, భజరంగ్దళ్ సహ సంయోజక్ వంగ



నరేష్, బచ్చు నాగేందర్, సంతోష్, నాగరాజు, సాగర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించుకోవాలి

-ఏపియం కృష్ణారెడ్డి

మిరుదొడ్డి, జనవరి 4, మనం న్యూస్ః ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వాడుకోవాలని ఏపియం కృష్ణారెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలో మహిళలకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకోనివారు ఉంటే వెంటనే మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన వీడి మరుగుదొడ్లను వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి వైకుంఠం, విఓఏ మహేష్‌తోపాటు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లపై అవగాహన కల్పిస్తున్న ఏపియం

యువకులు దురలవాట్లకు దూరంగా ఉండాలి

-డాక్టర్ వినోద్ బాబ్జి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బెజ్జంకి, జనవరి 4, మనం న్యూస్ః యువతి, యువకులు దురలవాట్లకు బానిసలు కాకుండా దూరంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరోగ్యకరమైన జీవతం కొనసాగించాలని డాక్టర్ వినోద్ బాబ్జి అన్నారు. మండల పరిధిలోని గుండారం, బేగంగపేట గ్రామాల్లో గురువారం ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా 30 ఏళ్లకు పైబడిన గ్రామ ప్రజలకు అసంక్రమిత వ్యాధులపై అవగాహణ కల్పించి బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో గుండారం, బేగంపేట గ్రామస్థులు సుమారు 600 మందికి ప్రథమ చికిత్స చేశారు. ఈ వైద్య శిభిరంలో ఎంహెచ్ఈఓ ముగ్ధల్, పిహెచ్ఎన్ అహల్య, ఆసుపత్రి సూపర్ వైజర్లు వెంకట్‌రెడ్డి, సౌందర్య, ఏఎన్ఎంలు వీణ, వాణి, మున్న, సంధ్య, శారద, కిరణ్,బెజ్జంకి, తోటపల్లి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దారి తప్పిన నెమలి అటవీ అధికారులకు అప్పగింత



అటవీ శాఖాధికారికి నెమలి అప్పగిస్తున్న మాసన్‌పల్లి యువకులు

కల్హేర్, జనవరి 4, మనం న్యూస్ః కల్హేర్ మండల పరిధిలోని మసాన్‌పల్లి గ్రామపంచయతీ అడవీ ప్రాంతంలోని నెమళ్లు అధికంగా ఉన్నాయి. నెమళ్లు తినడానికి పోలాల్లోకి వచ్చాయి, ఆ నెమళ్లను గమనించిన ఊరకుక్కలను వాటిపై దాడిచేయడం జరిగింది. ప్రధాన రహాదారిపై నుంచి మసాన్‌పల్లికి వెళ్లుతున్న యువకులు ఈ సంఘటనను చూసి వెంటనే కుక్కల బారినుండి కాపాడటం జరిగింది. ఆ నేమలిని పట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్ ఎస్ఐ ఏడుకొండలుకు అప్పగించడం జరిగింది. ఎస్ఐ వెంటనే ఫారెస్టు అటవీశాఖాధికారి రామునుజేయులుకు అప్పగించారు. బిట్‌రూట్ అఫీసర్ నెమలిని పరిక్షించి వైద్యం చేసి అడవి ప్రాంతంలో వదిలివేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ యువకులను అభినందిస్తూ వన్యప్రాణులపై రక్షణ, ప్రేమ, కరుణ, దయ చూపి వాటిని రక్షించాలన్నారు. వన్యప్రాణులను పట్టుకోవడం గాని, వాటిని చంపివేయడం చేసిన వారిపై నేరం అవుతుంది. కావున వన్యప్రాణులను రక్షించడం మన కర్తవ్యం అని ఆయన అన్నారు.

మా గ్రామాన్ని ముంపు నుంచి తప్పించండి



తొగు ట, జనవరి 4, మనం నూ ్యస్ః మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్‌లో రిలేని రాహార దీక్షలు గురువారం 579 రోజులకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా గ్రామంలో యేడాదికి రెండు పంటలు పండే భూములున్నాయని, కావున మా గ్రామాన్నిముంపు నుండి తప్పించాలని, మా గ్రామాన్నికోల్పోతే మా జీవితాలు అగమ్యగో చరంగా తయారవుతాయని, దానితో మా జీవనోపాధిని కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేము చేస్తున్న పోరాటానికి కనికరించి మా గ్రామాన్ని ముంపు నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో డి. కృష్ణ, వి. బాలయ్య, వై. ఓజయ్య, వై. మల్లయ్యలు ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు వాసవి అండ



భాదితులకు తక్షణ సహాయం అందచేస్తున్న వాసవి బాధ్యులు

మెదక్ , జనవరి 4 , మనం న్యూస్ , హవేలిఘనపూర్ మండల పరిధిలోని అగ్ని ప్రమాదానికి గురైన 5 కుటుంబాలకు వాసవి క్లబ్ అండగా నిలిచింది.గురువారం మండల పరిధిలోని రాజిపేట గ్రామంలో గత 3 రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో 5 ఇళ్ళకు నిప్పు అంటుకుని రోడ్డున పడ్డ కుటుంబాలకు వాసవి క్లబ్ అండగా నిలిచి ఇరాని రాములు , యేసు , దాసు , కర్రోల స్వామి , సాయిలు లకు తక్షణ సహాయంగా కిరాణం సామాను , వంట పాత్రలు , బక్కెట్‌లు , బిందలు తదితర సామాగ్రిని పిప్పిరి రవిందర్ , ఉట్నూరి వీరేశంల సౌజన్యంతో వాసవి క్లబ్ అధ్యక్షులు కాముని రాధాక్రిష్ణలు భాదితులకు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాదితుల పరిస్థితి భాదాకరంగా ఉందని స్వచ్ఛంద సంస్థలు ఆదుకున్నప్పటికి ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకుని పక్కా ఇళ్ళు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొందుగుల లక్ష్మినారాయణ , అయిత స్వరూప రాణి , వనిత క్లబ్ కోశాధికారి వసంత రాణి , భాద్యులు కొవూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

సోమక్కపేటలో ఎన్‌సీడీ క్యాంప్



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలిప్‌చెడ్ , జనవరి 4 , మనం న్యూస్ , మండల పరిది లోని సోమక్క పేట గ్రామంలో గురువారం నాడు నాన్ కమ్యూనికేబుల్ డిసిజస్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మార్త మాట్లాడుతూ 30 సంవత్సర వయస్సు నుండి 60 సంవత్సరాలు వయస్సు ఉన్నవారికి టెస్టులు చేయడం జరిగిందన్నారు.ఎవైనా వ్యాధులు ఉన్నయా అని గుర్తించడానికి షుగర్ , బీపి , ఓరల్ క్యాన్సర్ , సర్వెకిల్ క్యాన్సర్ టెస్టులు చేశామన్నారు.ఈ క్యాంపు చేయడం ధ్వారా వ్యాధి ఉన్నవారికి మందులు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బెత్స లక్ష్మణ్ , ఎయన్ఎం అనిత , మాధురి , పెంటమ్మ , పద్మ , శ్రీలత , ఆశావర్కర్లు సుజాత తదితరులు పాల్గోన్నారు.

పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు



సి ద్ది పే ట టౌన్, జనవరి 4, మనం న్యూస్ః సిద్దిపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన పంగ సాయికుమార్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాలెంక నర్సింలు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు దేవులపల్లి యాదగిరిలు అన్నారు. గురువారం ఎస్సీ సెల్ కన్వీనర్‌గా పంగ సాయికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 133 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ,ఎస్టీ బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పటిష్టంగా అమలు చేస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్‌పార్టీనే అన్నారు. నాటి నుండి నేటి వరకు బలహీన వర్గాల ప్రజల కోసం పరితపించే పార్టీ కాంగ్రెసే అని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌వైపు నిలిచేలా పనిచేసినపుడు పదవులకు విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిటి శ్రీనివాస్, మిట్టపల్లి గణేష్, చెలికాని యాదగిరి, శివకుమార్ తదితరులు ఉన్నారు.

జీఎంఆర్ నిర్లక్ష్యం ప్రజలకు శాపం



తూప్రాన్ , జనవరి 4 , మనం న్యూస్ , తూ ప్రాన్ మండలం నాగులపల్లి చౌరస్తా వద్ద రోడ్ అండ్ అండర్ బ్రిడ్జి పనులను ప్రార ం భించడంలో జిఎంఆర్ యాజమాన్యం నిర్లక్ష ్యం వహిస్తుందని ఎంపిపి గుమ్మడి శ్రీనివాస్ అన్నారు.గురువారం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎంఆర్ యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు అండర్ బ్రిడ్జి పనులకు ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి 35 కోట్ల 35 లక్షల నిధులు విడుదల చేసి ఆరు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించక సంస్థ మీనమేషాలు వేస్తుందని దీనితో పాటు మాసాయిపేట సర్వీసు రోడ్డుకు కోటి 50 లక్షలు , జప్తి శివనూర్ రోడ్డుకు 3 కోట్ల 58 లక్షలు మంజూరు చేసి అనుమతులు రాగ పనులు మాత్రం ప్రారంభించక పోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి చేస్తున్న నిర్లక్ష ్యం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ అలసత్వాన్ని వీడి పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు.లేనిచో ఈ నెల 8 వ తేదిన తూప్రాన్ టోల్ గేటు వద్ద టోల్ వసూళ్ళను అడ్డుకుని భారి దర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శివమ్మ , శ్రీశైలం , నరేందర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి , స్వామి , మాజి ఎంపిటిసిలు అశోక్ , సత్యనారాయణ , పలువురు నాయకులు పాల్గోన్నారు.

పటాన్ చెరుకు ఎస్సీ, బిసీ కార్పొరేషన్ నిధులు మంజూరు



కారు అందిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్)09 : పటాన్ చెరు మండలానికి ఎస్సీ, బిసి కార్పోరేషన్ నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు మండలానికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 50లక్షలు, బిసి కార్పోరేషన్ ద్వారా 10లక్షల రూపాయాలు మంజూరయినట్లు తెలిపారు. అదేవిధంగా చిట్కుల్ గ్రామానికి చెందిన ఎస్. దుర్గయ్యకు జైలో కారు మంజూరైందన్నారు. ఎమ్పిపి శ్రీశైలం యాదవ్తో కలసి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కారును లబ్దిదారుడికి అందించారు.

పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిఈఓ విజయలక్ష్మి

సిద్దిపేట టౌన్, జనవరి 4, మనం న్యూస్ః ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి పిఆర్టియు తెలంగాణ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు వెంకట గౌరారెడ్డి, లు అన్నారు. గురువారం పిఆర్టియు తెలంగాణ సిద్దిపేట ల్లా శాఖ 2018 క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాటా ్లడుతూ పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత కోసం తమ సంఘం కృషి చేస్తుందని, జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్కుమార్రెడ్డి, సంఘ రాష్ట్ర బాధ్యులు లక్ష్మయ్య, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, జిల్లా బాధ్యులు మహేందర్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, మహిపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మకర జ్యోతి దర్శనానికి బయలుదేరిన అయ్యప్పలు



జిన్నారం న్యూస్ (04 మనం న్యూస్)13 : జిన్నారం మండలానికి చెందిన అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు శబరిమలై బయలు దేరి వెళ్లారు. తొలుత వారు జిన్నారంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రత్యేక వాహనాల్లో శబరిమలైకు బయలుదేరారు. సుమారు 30 మంది అయ్యప్పభక్తులు మకర జ్యోతి దర్శనానికి బయలుదేరి వెళుతున్న నేపథ్యంలో జిన్నారం అయప్ప నామ స్మరణలో మారుమోగింది.

ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సెమినార్



విద్యార్థులతో మాట్లాడుతున్న ముఖ్య అతిథి

పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్)18 : దేశంలో సివిల్ ఇంజనీర్ల కొరత భారీగా ఉందని, ఫలితంగా నాణ్యమైన నిర్మాణాలను చేపట్టలేకపోతున్నామని సత్యవాణి ప్రాజెక్ట్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి మరియు ఫౌండర్, ట్రస్టీ, స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చరల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ట్రస్టీ, పొన్నాడ సూర్యప్రకాశ్ తెలిపారు. కిష్టారెడ్డిపేట ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెషన్ ఛాలెంజింగ్ కెరీర్ పై జాతీయస్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారత దేశంలో ఇరవై లక్షలమంది సివిల్ ఇంజనీర్ల అవసరం ఉందని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లను సక్రమంగా వినియోగించుకుంటే దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించవచ్చు అని ఆయన తెలిపారు. నదుల అనుసంధానంలో సివిల్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిసు ్తన్నారన్నారు. మనం నిత్యం ఉపయోగించే దైనందిన కార్యక్రమాల లో కూడా సివిల్ ఇంజనీర్ల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. యువ ఇంజనీర్లంతా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య మరియు పద్మభూషణ్ డాక్టర్ కె.ఎల్. రావు, ఇంజనీర్ మరియు మెట్రోమేన్ శ్రీధర్ లను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల ని ఆయన సూచించారు.తెలంగాణలో మిషన్ భగీరథ కార్యక్రమం విజయవంతంగా సాగడానికి సివిల్ ఇంజినీర్ల పాత్రే కీలకమని ఎల్లంకి విద్యాసంస్థల అధినేత సదాశివ రెడ్డి తెలిపారు. ఎల్లంకి విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించామని తెలిపారు. ఎల్లంకి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ భారతదేశం లో దేశాభివద్ధికి సివిల్ ఇంజనీర్లు వెన్నెముక లాంటి వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి సంస్థల కార్యదర్శి దయాకర్రెడ్డి, డైరెక్టర్ సాంబశివ రెడ్డి, ఎల్లంకి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ శరవణన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

హెచ్ఎండిఏ పరిధిలోని మా భూములు మాకివ్వండి

• ప్రభుత్వానికి షెడ్యూల్ కులాల వినతి • ముఖ్యమంత్రి స్పందించాలని విన్నపం



భూమిని పరిశీలిస్తున్న షెడ్యూల్ కులాల నాయకులు

పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్)17 : పటాన్ చెరు పరిధిలోని సర్వే నెంబర్ 639లో ఉన్న తమ భూమిని తిరిగి తమకు కేటాయించాలంటూ షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు సర్వే నెంబర్ 639లో ఉన్న భూమిని పరిశీలించారు. అనంతరం షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం నాయకులు కిష్టయ్య, వెంకటేస్, బాల రాజ్లు మాట్లాడుతూ వెట్టిచాకిరి చేసుకుని తమ పూర్వీకులకు 1954 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 639లో ఉన్న భూమిని కేటాయించిందని తెలిపారు. అప్పటి నుంచి వంశపారం పర్యంగా తాము ఈ భూములు సాగుచేసుకుంటూ వస్తున్నామని అన్నారు. అయితే ప్రభుత్వాలు మారుతున్న తరునంలో ఈ భూమినికి సంబంధించి కొంత మంది రికార్డులను తారుమారు చేశారని, దీంతో 2004లో అప్పటి ప్రభుత్వం ఈ భూమిని హెచ్.ఎమ్.డి.ఏకు అప్పగిస్తూ ఉత్తర్వలు జారీ చేసిందని అన్నారు. అప్పటి నుంచి ఈ భూమి హెచ్.ఎమ్.డి.ఏ పరిధిలో ఉందని, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించ తమ భూములు తిరిగి తమకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిన్నారంల టీపీయుఎస్ కార్యకర్తల సమావేశం

•ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు • కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం • సంఘం బలోపేతానికి కృషి

జిన్నారం న్యూస్ (04 మనం న్యూస్)11 : జిన్నారం మండలంలో టిపియుఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యాక్షులు జనం పల్లి కమల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిపియుఎస్ పని చేస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యల కోసం ఎంత వరకైనా పోరాడేందుకు టిపియుఎస్ సిద్దంగా ఉందని అన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింతగా బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్లు సక్రమంగా ఇవ్వాలని, అలా ఇవ్వని పరిశ్రమల సమచారాన్ని తమకు తెలియజేయాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోలయ్య, రాజు, నరేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



సమావేశానికి హాజరైన టిపియుఎస్ నేతలు

దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

నిరుద్యోగ యువతీ యువకులకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ

– ఈ నెల 10లోపు వివరాలు సమర్పించాలి – శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం



సిద్దిపేట, జనవరి 04, మనం న్యూస్ ప్రతినిధిః– సిద్దిపేటలోని నిరుద్యోగ యువతి యువకులకు పలు అంశాల్లో శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలను కల్పించాలన్న ఉద్దేశ్యంతో స్వచ్ఛ భారత్ ట్రస్టు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర భారీనీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు. పలు అంశాల్లో యువతీ యువకులకు హైదరాబాద్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, శిక్షణ కాలంలో ఉచితంగా భోజనం, వసతి సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వివరాలను ఈ నెల 10వ తేదీ లోపు సిద్దిపేటలోని తన నివాసంలో నమోదు చేసుకోవాలన్నారు. టైలరింగ్‌లో శిక్షణపొందే వారు 7వ, ఆ పై చదువుకుని ఉండాలని, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారికి 5 రోజుల పాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. అదే విధంగా డ్రెస్‌మేకింగ్ కోర్సులో శిక్షణ పొందేవారికి 45 రోజుల పాటుశిక్షణ, బ్యూటీ పార్లర్‌లో శిక్షణ పొందేందుకు 45 రోజుల శిక్షణ, కంప్యూటర్ ట్రైనింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ హౌజ్ వైరింగ్, ఎయిర్ కండీషనర్, రిఫ్రిజిరేటర్ రిపేర్, ఫోర్ వీలర్ రిపేర్, మ్యానుఫాక్చరింగ్ కోర్సు, స్మార్ట్ వరల్డ్ కమ్యూనికేషన్, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్ కోర్సు లకు గానూ 90 రోజులపాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, అదే విధంగా హెవీ వెహికిల్ డ్రైవింగ్ నిమిత్తం 40 రోజుల శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని సిద్దిపేటలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎర్రోల్లకు అభినందనలు



ఎర్రోల్ల శ్రీనివాస్‌కు అభినందనలు తెలుపుతున్న టీఆర్ఎస్‌వి నాయకులు



మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బూర విజయ

సిద్దిపేట, జనవరి 04, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీ లకంగా పనిచేసి విద్యార్థుల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన ఎర్రోల్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా అవకాశం లభించడం సంతోషంగా ఉందని టీఆర్ఎస్‌వి జిల్లా సమన్వయకర్త మేర్గు మహేష్ అన్నారు. ఇటీవల ఎర్రోల్ల శ్రీనివాస్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా నియమించబడడంతో గురువారంనాడు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్ళి టీఆర్ఎస్‌వి నాయకులు నాగుల ప్రశాంత్‌గౌడ్, పెర్క బాబు, తప్పెట పర్శరాములు పుష్పగుచ్చాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమ స్ఫూర్తి, పార్టీపట్ల అంకిత భావం కలిగిన ఎర్రోల్ల శ్రీనివాస్‌కు పదవి లభించడం సంతోషంగా ఉందన్నారు.

–మంత్రి, ఉపసభాపతిలకు శుభాకాంక్షలు

సిద్దిపేట, జనగామ జిల్లాల శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ బూర విజయ, సీనియర్ నాయకులు బూర మల్లేశంలు గురువారంనాడు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.




ఆంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 209వ జన్మదిన వేడుకలు





సంగారెడ్డి, జనవరి 4, మనం న్యూస్ బ్యూరోః అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని జిల్లా పరిషత్తు ఛైర్మన్ రాజమణి మురళీధర్ యాదవ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురవారం స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో అందులతో ర్యాలీగా వెళ్లి జిల్లా గ్రంథాలయం ఆవరణలోని లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ రాజమణి మురళీధర్ మాట్లాడుతూ ఆంధ వికలాంగులకు ఏమైనా సమ్యలు ఉన్నచో వాటిని త్వరిగా తీర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆంధ వికలాంగులు మనో ధైర్యం కలిగిఉండలని తెలిపారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులందరు ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసు కొని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వానికి ప్రభుత్వం తరుపున కృషి చేస్తామని తెలిపారు. ఆంధులకు వివాహం చేసుకున్నవారికి మన ముఖ్యమంత్రి కేసీ ఆర్ రూ.50 వేలు నుండి 1 లక్ష రూ. వరకు వివా హ ప్రోత్సాహకమును పెంచడం జరిగింది. ఆంధు ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆంధులకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని తెలిపారు. ఆంధుల సంక్షేమ సంఘం కార్యదర్శి మాట్లాడుతూ వికలాంగులకు డిసెంబరు 3, జనవరి 4వ తేదిని వేతనముతో కూడిన పని దినముగా పరిగణించాలనికోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు భిక్షపతి, మహేష్, జ్ఞానేశ్వర్లు, పాటలు పాడి తబల, హార్మోని వాయించి అందరిని ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో డి. లక్ష్మి, రీజనల్ ఆర్గనైజర్, కూన వేణు గోపాల్, యువజన సంఘాల అధ్యక్షులు, జెడ్‌పిటిసి సభ్యులు, మనోహర్ గౌడ్, డియంయచ్‌ఓ గాయత్రి,జిల్లా లీగల్ సర్వసెస్ అథారిటి కార్యదర్శి భవాని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, రత్నం, జిల్లా బాలల పరిరక్షణ అధికారి భిక్షపతి, ఆందుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, నుస్రత్ అలీ, కార్యాలయం సూపరింటెండ్ సంజీవయ్య, ప్రభాకర్, పాల్గొన్నారు.







మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ



కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ

నారాయణఖేడ్, జనవరి4, మనం న్యూస్ః ఖేడ్‌కు చెందిన సత్య నారాయణ నాయీ అనా రోగ్యం కారణంతో మృతిచెం దడంతో గురువారం జహీరా బాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్‌శె ట్కార్ గురు వారం స్వగృహా నికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం నాయీ బ్రాహ్మ ణులకు అందజేసే పథకాలు మృతుడి కుటుం బానికి అందించే విధంగా కృషి చేస్తానని మృతుడి కొడుకు శ్రీనివాస్‌కు హామీ ఇచ్చారు. ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు శంకరయ్యస్వామి, శ్రీని వాస్ ఉన్నారు.

ఐకేపీ వీఓఏల సమీక్ష



హత్నూర, జనవరి 4 (మనం న్యూస్)ః మండల కేంద్రమైన హత్నూరలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో మండలం లోని అన్ని గ్రామాల వీఓఏల సమీక్ష గురువారం ని ర్వహించారు. స్వయం సహాయక బృందాలు పొదుపు సక్రమంగా చేయించాలని, రికార్డులు ఎప్పటికప్పుడు నిర్ధిష్ఠంగా నిర్వహించాలని సూచనలిచ్చారు. స్త్రీ నిధి బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను కూడా మహిళలు సద్వినియోగం చేసుకొనేలా వీఓఏలు కృషి చేయాలని అధికారులు కోరారు. ఈ సమావేశానికి జిల్లా కేంద్రం నుండి డీపీఎం బీఎల్ సీ. యాదయ్య, డిఎంజీ బాలరాజ్, ఏపీఎం యాదయ్య, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

చెట్టుకొమ్మే పేదోని ఉయ్యాల

- **భర్తకు చేదోడుగాః బిడ్డకు మమకారంగా**



హుస్నాబాద్, జనవరి 4, మనం న్యూస్ః 'శ్రమయే నాస్తి దుర్భిక్షం 'అంటూ పని ఎక్కడ ఉన్నా అక్కడికే వచ్చి పొట్టపో సుకునే కొన్ని కుటుంభాలు ఇంటి పెద్దతో పాటు ఇలా లు భర్తలో సగభాగమై కష్టంలో సుఖంలో భాగస్వామ్యమై పైగా పిల్లలకు 'జోల'పాడుతూ పనిచేస్తున్న జీవన విధానం ఆ కష్టజీవులది.జియో కంపెనీకి కేబుల్ వేసే పనిలో భాగంగా అనంతపూర్ నుంచి సైడు కాల్వలు తవ్వే పని చేసేందుకు గాను ఈప్రాంతానికి 15 కుటుంభాలు ఇటీవల ఇక్కడ టికాన పెట్టారు.ఈ నేపద్యంలో భర్తతో కల్సి పని చేస్తూనే తన బిడ్డను లాలించేందుకు ఓ చెట్టునే ఆధారంగా మలిచి ఊయల ఏర్పాటు చేసి తన బిడ్డను లాలిస్తుండగా బుధవారం'మనంన్యూస్' కెమెరా 'కంట'పడిన చిత్రమిది.

జక్కాపూర్‌లో వైద్య శిబిరం



వైద్యపరీక్షనిర్వహిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, జనవరి 4, మనం న్యూస్ః మండలంలోని జక్కాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ శిభిరంలో 30 సంవత్సరాలు దాటిన వారికి క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వాధ్యులు, పక్షవాత వ్యాధుల పరీక్షలు నిర్వహించి మం దులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యశాఖ సూపర్‌వైజర్ రాజేందర్ మాట్లాడుతూ జనవరి నుండి ఫిబ్రవరి నెలాఖరు వరకు వైద్య ఆరోగ్య శాఖ సర్వే చేస్తుందన్నారు. జాతీయ క్యాన్సర్, మధుమేహం, గుండె సం బంధిత వ్యాధులు, పక్షవాత నివారణ నియంత్రణ కార్యక్రమంలో భా గంగా ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది స్కానింగ్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ కోడి దేవేందర్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లె కనకాం బరం, లక్ష్మారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆకాశమే హద్దుగా లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి



నివాళులు అర్పిస్తున్న కరికె సత్యనారాయణ తదితరులు

సిద్దిపేట టౌన్/రూరల్, జనవరి 4, మనం న్యూస్ః జననం, మరణం సహజమైనప్పటికీ కొంత మందికి మాత్రమే చరిత్రలో నిలవడం సాధ్యమవుతుందని, అలాంటి వ్యక్తులలో సావిత్రిభాయి పూలే మొదటి స్ధానంలో నిలుస్తుందని స్వేరోస్ ఇంటర్నేషనల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కరికె సత్యనారాయణ అన్నారు. గురువారం సావిత్రిభాయి 187వ జయంతిని తొగుట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. దీనికి స్వేరోస్ ఇంటర్నేషనల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కరికె సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావత్రిభాయి పూలే జన్మదినాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరపాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నతమైన విద్యను సాధించడమే లక్ష్యంగా చదవాలన్నారు. ఆకాశమే హద్దుగా లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ముందుకు సాగాలన్నారు. స్వేరోస్ ఇంటర్నేషనల్‌సంస్థ వ్యవస్థాపకులు సుప్రీం స్వేరో డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలు ఉత్తమ ఫలితాలతో అద్భుతాలు సాధిస్తున్నాయన్నారు. వాటి స్ఫూర్తితో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉత్తమఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు సంతోష, జ్యోతి, శ్యామల, ఏఎన్ఎం లక్ష్మిలను స్వేరోస్ పైలాన్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంద జనార్ధన్ స్వేరో, అంబేద్కర్ విజ్ఞాన మందిరం కార్యదర్శి నరేష్,తొగుట మండల శాఖ అధ్యక్షుడు నర్సింలు స్వేరో, మండల సభ్యులు భాస్కర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండ గొర్రెను కాపాడిన అటవీశాఖ అధికారులు



వైద్యం అందిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట , జనవరి 4 , మనం న్యూస్ ః వేటగాళ్ళ ఉచ్చులో పడి ఒక కాలును విరగోట్టుకుని , మరో కాలుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న కొండ గొర్రెను స్థానికుల సహాయంతో అటవిశాఖ సిబ్బంది కాపాడారు.ఈ సంఘటన గురువారం నాడు పెద్దశంకరంపేటలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే రేగోడ్ మండల పరిధిలోని మర్పల్లి గ్రామ శివారులో కొందరు వేటగాళ్లు కొండ గొర్రేల కోసం వలలను ఏర్పాటు చేశారు.కాగ ఏర్పాటు చేసిన వలలో బుదవారం రాత్రి ఒక కొండ గొర్రే చిక్కింది.తప్పించుకునే ప్రయత్నంలో ఒక కాలును విరగోట్టుకుంది.మరో కాలుకు సైతం తీవ్ర గాయాలై రక్త స్రావంతో విలవిలలాడడం చూసిన స్థానికులు రేగోడ్ బీట్ ఆఫిసర్ ప్రవీణ్‌కు సమాచారం అందించారు.ఆయన వెంటనే పెద్దశంకరంపేటలోని సెక్షన్ అధికారి వెంకట్రామయ్యకు సమాచారం అందించారు.అటవి శాఖ అధికారులు వెంటనే గ్రామం చేరుకుని వలలో చిక్కిన కొండ గొర్రేను వల నుండి విడిపించి స్థానిక పశు వైద్య శాలకు తీసుకుని వచ్చారు.వైద్యురాలు డాక్టర్ దివ్య కొండ గొర్రేకు చికిత్సను అందించారు.మూడు నాలుగు రోజుల పాటు ఇక్కడ దానికి చికిత్స అందించిన తరువాత మెదక్‌లోని జింకల పునరుత్పత్తి కేంద్రానికి కొండ గొర్రేను తరలిస్తామని సెక్షన్ అధికారి వెంకట్ రామయ్య తెలిపారు.మూగ జీవాన్ని కాపాడిన సిబ్బందిని , వైద్యురాలిని స్థానికులు పలువురు అభినందించారు.

మాచాపూర్ సర్పంచ్ః 20 లక్షలు హాంఫట్

- **అడ్డగోలు అవినీతికి పాల్పడ్డా చర్యలు తీసుకోరా...?**



విలేకరులతో మాట్లాడుతున్న ఉప సర్పంచ్

సిద్దిపేట, జనవరి 04, మనం న్యూస్ ప్రతినిధిః ఎలాంటి లెక్కలు చూపకుండా గ్రామాభివృద్ధి కోసం వినియోగించాల్సిన నిధులను అడ్డగోలుగా దుర్వినియోగం చేసి సొంతానికి వాడుకున్న సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలంటూ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ సర్పంచ్ ఏలేటి అరుణ సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు అడ్డగోలు అవినీతికి పాల్పడిందన్నారు. గురువారం నాడు సిద్దిపేటలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించినవిలేకరుల సమావేశంలో ఉపసర్పంచ్ యాట యాదయ్య,వార్డు సభ్యులు కిష్టయ్య, రస్తాలు సర్పంచ్ చేస్తున్న అవినీతి వివరాలను వెల్లడించారు. గ్రామాభివద్ది కోసం ఖర్చు చేయాల్సిన నిధులను ఎవ్వరికి చెప్పకుండా ఇష్టమొచ్చినట్లుగా సొంతానికి వాడుకుందన్నారు. గ్రామ పంచాయితీ నిధుల నుండి రూ.3.45 లక్షలు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రూ.66,365, 13వ ఆర్థిక సంఘం నిధులు రూ.9,26,544, 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.6,88,304లను సొంతానికి మొత్తంగా రూ.20, 26,213 స్వాహా చేశారని ఆరోపిం చారు. అడ్డగోలు అవినీతికి పాల్పడుతూ నిదులను స్వాహా చేయాలంటూ పలుమార్లు ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినా లాభం లేకుండా పోయిందన్నారు. కనీసంనిధులను ఎందుకు ఖర్చు చేస్తున్నారో.. దేనికంత ఖర్చు చేశారో సమాచారం ఇవ్వమన్నా ఇష్టరీతిన మాట్లాడటం తప్పితే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత నాలుగున్నర కాలంలో గ్రామాభివద్ది కుంటుపడిందని, సర్పంచ్ చేసిన అవినీతితో తాము కూడా గ్రామస్థుల దష్టిలో దోషులుగా నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికే అధికారులు రికార్డులను స్వాదీనం చేసుకోవటం తప్పితే ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా అవినీతికి పాల్పడిన సర్పంచ్‌ను విధుల నుండి తొలగించటంతో పాటు లెక్కలు లేకుండా బొక్కిన సొమ్మంతా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

వీఆర్ఏను చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



తిక్క పోచయ్య

వెల్దుర్తి , జనవరి 4 , మనం న్యూస్ , కామారెడ్డి జిల్లా కారె గామ్ గ్రామానికి చెందిన సాయిలు మర్తండ గ్రామంలో విఆర్ఏ నిధులు నిర్వహిస్తున్నాడు.ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సాయిలు అడ్డుకోగ అతనిపై గుద్ది చంపేశారు.ఈ సందర్భంగా జిల్లా విఆర్ఎల సంఘం అధ్యక్షులు తిక్కల పోచయ్య మాట్లాడుతూ కామారెడ్డిలో ఇసుక మాఫియా రెచ్చిపోయింది.విఆర్ఏ ఇసుక మాఫియా చంపేసిన ఘటన జిల్లాలో కలకలం రేపింది.కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండలం కంబాపూర్ గ్రామ శివారులో ఖాకి వాగు వద్ద నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం అందుకున్న విఆర్ఏ సాయాలు అక్కడి చేరుకున్నారు.ఈ క్రమంలో ఇరువురికి మద్య వాగ్వాధం జరుగగా దీంతో తీవ్ర ఆగ్రహంతో రెచ్చిపోయిన ఇసుక మాఫియా విఆర్ఏ సాయిలు పై నుండి ట్రాక్టర్ తీసుకుపోగ దీంతో తీవ్రంగా గాయపడిన సాయిలు అక్కడికక్కడే మృతి చెందాడు.అక్రమ ఇసుక రవాణపై అధికారులకు సమాచారం ఇచ్చిన అనంతరం సాయిలు ఘటన స్థలానికి వెళ్ళినట్లు తెలిపారు.విఆర్ఏ సాయిలు చనిపోయిన విషయం తెలుసుకుని గ్రామస్తులు అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగారు.నిందితుడు పరారిలో ఉన్నట్లు వారు తెలిపారు. నేడు జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ముందు దర్నాలు , నిరసనలు రాస్తారోకోలు చేస్తున్నట్లు వారు పిలుపునిచ్చారు.

తెలంగాణ మహిళా ఉపాధ్యాయ సమైక్య కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాధికారి

మెదక్ , జనవరి 4 , మనం న్యూస్ , మెదక్ జిల్లా తెలంగాణ మహిళా ఉపాధ్యాయ సమైఖ్య కాలమానిని జిల్లా విద్యాదికారిణి విజయకుమారి ఆవిష్కరించారు.గురువారం మెదక్‌లోని డిఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాదికారి చేతుల మీదుగా టిడబ్ల్యుటిఎఫ్ కాలమానిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యుటిఎఫ్ అధ్యక్షురాలు విజయనిర్మల మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలైన సావిత్రి బాయి పులే జన్మదినాన్ని మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు.మహిళల చైతన్యా నికి , బాలికల అభున్నతికి తోడ్పడుతామని ఆమే పేర్కోన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాయత్రి కోశాదికారి బేబి సరోజ , కార్యదర్శులు విశ్వరూప , సుకన్య , పట్టణ భాద్యులు గాయత్రి , సరళ బాయి , మండల అధ్యక్షురాలు ఫ్లోరేన్స్ ఇందిరా తదితరులున్నారు.

పాఠశాలను సందర్శించిన పరిశీలనా బృందం



మిరుదొడ్డి, జనవరి 4, మనం న్యూస్ః మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎల్లారెడ్డిపేట ఎంఇఓ రాజయ్య సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన కార్యక్రమాలు అమలవుతున్న తీరును పరిశీలించేందుకు తెలంగాణ పాఠశాల శాఖ పరిశీలన బృందాలు ఏర్పరచి జిల్లాల వారీగా పాఠశాలలను సందర్శించే కార్యక్రమాలను పరిశీలించాల్సిందిగా ఆదేశించిందన్నారు. రాష్ట్ర బృందాల పరిశీలనలో భాగంగా గురువారంనాడు దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లోని వివిధ పాఠశాలలను సందర్శించి విద్యార్థులను ఉపాధ్యాయులు చక్కగా బోధిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి ఎంఇఓ ప్రభుదాస్, దుబ్బాక ఎంఇఓ వెంకటయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలను పరిశీలించిన డిఆర్‌డిఏ పిడి



మొక్కలు పరిశీలిస్తున్న డిఆర్‌డిఏ పిడి

రాయపోల్, జనవరి 4, మనం న్యూస్ః రాయపోల్ మండలంలో రాయపోల్, కొత్తపల్లి, అనాజ్‌పూర్ గ్రామాల్లో డిఆర్‌డిఏ పిడి యేగొండ స్వామి హరితహారం చెట్లను పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం హరిత హారం ఒక ఉద్యమంలా చేపట్టిందని, ప్రతి ఒక్కరు చెట్ల సంరక్షణ చేయాలని సూచించారు. హరిత సైనికులు ప్రతి రోజు చెట్లకు నీరు పట్టాలని, చెట్లు లేని స్థానాల్లో కొత్త మొక్కలు నాటి, ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మల్లారెడ్డి, విఏ నాగార్జున, నర్సింహారెడ్డి, ఇసి చంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ కనకస్వామి, రాజు, సరిత పాల్గొన్నారు.

ఘనంగా గోదారంగనాథ స్వామి కల్యాణం



స్వామి కళ్యాణ దృశ్యాలు



భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

నంగునూరు, జనవరి 4, మనం న్యూస్ః ధనుర్మాసం దేవతలకు పరమ పవిత్రమాసమని పూజారి చిలకమర్తి వెంకటనర్సింహాచార్యులు భక్తులకు ఉపదేశించారు. మండల పరిధిలోని పాల మాకులలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురు వారం నాడు గోదారంగనాథ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణాన్ని సిద్దిపేటలోని వికాసతరంగిణి ఆధ్వర్యంలో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి భజన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పూజారి వెంకట నర్సింహాచార్యులు గోదా రంగనాథ స్వామి కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. గోదాదేవి స్వామి వారిని పరిణయమాడేందుకు ధనుర్మా సంలో నెల రోజుల పాటు తిరుప్పావై అనుసం ధానం చేసిందన్నారు. పవిత్రమైన ధనుర్మాసంలో జరిగే స్వామివారి కళ్యాణం చూసినా, పూజలు నిర్వ హించినా సకల పాపాలు తొలగుతాయన్నారు. ప్రతి ఒక్కరు భక్తి పారవశ్యంతో పూజలు నిర్వహించి ము క్తి మార్గం పొందాలని ఉద్బోధించారు. అనంతరం వెంకటేశ్వరాలయ దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో భ క్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జనమంచి చిత్తారి శర్మ, హరినాథ చార్యులు, వికాస తరంగిణి భక్తి బృందం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

వార్డులో చెత్త బుట్టలను పంపిణి చేసిన కౌన్సిలర్ అనిల్ కుమార్



చెత్త బుట్టలను పంపిణి చేస్తున్న దృశ్యం

మెదక్ , జనవరి 4 , మనం న్యూస్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరకుండా ఆరోగ్యంగా ఉంటామని మొదటి వార్డు కౌన్సిలర్ అనిల్ కుమార్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని 1వ వార్డులో తడి పొడి చెత్త సేకరణ బుట్టలను వార్డులో పంపిణి చేశారు. ఈ సందర్భంగా మనం న్యూస్‌లో మాట్లడుతూ తడిపొడి చెత్త సేకరణ కార్యక్రమం గత సంవత్సరం మొదటి వార్డు నుండే ప్రారంభించామని తేలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగు తుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అలాగే తడిపొడి చెత్త సేకరణకు వార్డు ప్రజలందరు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇంటింటికి తిరిగి చెత్త బుట్టలను మున్సిపల్ సిబ్బంది పంపిణి చేస్తున్నారని వాటితో పాటు ప్రతి రోజు చెత్త సేకరణ కోసం మున్సిపల్ నుండే ఒక పత్రాన్ని అందిస్తున్నామని అందులో సంవత్సర కాలం పాటు చెత్త సేకరణ వివరాలు ఉంటాయని పేర్కోన్నారు. చెత్త సేకరణకు మున్సిపల్ సిబ్బంది రాకపోతే పిర్యాదు చేసే నంబరు సైతం ఎర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంతో వార్డు అంత పరిశుభ్రంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ సహయ సహకారలతో వార్డును అబివృద్ధి దశలో ముందుకు తీసుకేళ్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఆర్‌పిలు ఉన్నారు.



పంపిణికి సిద్దంగా ఉన్న చెత్తబుట్టలు

స్వచ్ఛ సిద్దిపేట అందరితోనే సాధ్యం

-మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు





22, వార్డులో సందర్శిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

సిద్దిపేట, జనవరి 4, మనం న్యూస్ ప్రతినిధిః పట్టణంలోని ప్రతి ఒక్కరు ఇంటి ంటా తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, తద్వారానే స్వచ్ఛ సిద్దిపేట సాధ్యమవుతుందని మున్సిపల్ ఛైర్మన్ రాజన ర్సు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం 22వ వార్డులో కౌన్సిలర్ ప్రవీణ్‌తో కలిసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. వార్డులో నెలకొన్న నీటి, సానిటేషన్ సమస్యలను పరిష్క రించాలని అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో డిఈ లక్ష్మణ్, ఎస్సై సత్యనారాయణ, ఏఈ రంజిత్, హెచ్‌ఏ బాల ఎల్లం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'గీతం' బిజినెస్ స్కూల్లో సాంప్రదాయ వస్త్రాదరణ దినోత్సవం

• సాంప్రదాయ దుస్తులతో మెరిసిన విద్యార్థులు • ర్యాలీలు, క్యాట్ వాక్లు, నత్యాలు • ఆనందంగా గడిపిన విద్యార్థులు









పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్)19 ః పటాన్ చెరు పరిధిలోని గీతం యూనివర్శిటిలో ఉన్న గీతం బిజినెస్ స్కూల్లో సాంప్రదాయ వస్త్రధారణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బిజినెస్ స్కూల్ విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి తళుక్కున మెరిశారు. ఎప్పుడు జీన్సు, టీషర్టతో ఉండే వీరు ఒక్కసారిగా సాంప్రదాయబద్ధమైన దుస్తులు ధరించి రావడంతో మిగతా విద్యార్థులంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం సాంప్రదాయ వస్త్రధారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ర్యాలీలు, క్యాట్వాక్లు, నత్యాలు, సెల్ఫీలతో సందడి చేశారు. ఈ సందర్భంగా బిజినెస్ స్కూల్ అధ్యాపకులు మాట్లాడుతూ మన సాంప్రదాయలతోపాటూ, ఇతరుల సాంప్రదాయాలను కూడా గౌరవించాలన్న ఉద్దేశ్యంతోనే తాము ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు

జాతీయ స్థాయి డ్యాన్స్ పోటీల విజేతలకు బహుమతులు



పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్)10 ః పటాన్ చెరు పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో ఇటీవల 9వ జాతీయ స్థాయి ఆర్టిస్టిక్, డ్యాన్, మ్యూజిక్, సింగింగ్ చాంపియన్ షిప్ ఎంతో ఉత్సాహంగా సాగింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఈ డ్యాన్స్ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు. పోటాపోటిగా తమలోని ప్రతిభను కనబరిచారు. ఈ డ్యాన్స్ పోటీల్లో ఇస్నాపూర్కు చెందిన నటరాజ్ డ్యాన్స్ ఇనిస్ట్యూట్ విజేతగా నిలించింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విజేతగా నిలిచిన నటరాజ్ డ్యాన్స్ ఇనిస్ట్యూట్ డ్యాన్సర్లకు గోల్ మెడళ్లు ప్రధానం చేవారు. అదేవిధంగా చాంపియన్ ట్రోఫిని అందించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కళలకు అంతం లేదని, కళలను ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఇస్నాపూర్లో జాతీయ స్థాయి డ్యాన్స్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా యువత కళల పట్ల మక్కువ పెంచుకుని, డ్యాన్స్, మ్యూజిక్, సింగింగ్ వంటి వాటిలో ప్రావిణ్యం సంపాదించాలని సూచించారు. తమకు నచ్చిన కళలో పూర్తిస్థాయి నైపుణ్యతను పొందాలని, అలా పొందిన వారు ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారని చెప్పారు. కేవలం కళలను ఓ అలవాటుగా కాకుండా, అదే జీవితంగా మలుచుకున్న ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ప్రతి కళాకారుడు కూడా క్రమశిక్షణతో, నిబద్ధతతో, పట్టుదలతో కషి చేసి, తాము ఎంచుకున్న కళలో అగ్రస్థానానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం ఆయన 9వ జాతీయ స్థాయి డ్యాన్స్ పోటీల్లో గెలుపొందిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కిశోర్ రెడ్డి నిజాముద్దిన్ భాభా డిడి సాయి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



6న భారతినగర్ రానున్న మంత్రి హరీశ్‌రావు

• 10.23 కోట్లతో అభివద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



మంత్రి పర్యటన వివరాలు తెలుసుతున్న ఎమ్మెల్యే

రామచంద్రాపురం న్యూస్ (04 మనం న్యూస్)04 ః రామచంద్రాపురం పరిధిలోని భారతి నగర్111 డివిజన్ కు ఈ నెల 6న రాష్ట్ర మంత్రి హరీష్ రావు రానున్నారు. పటాన్చెరు నియోజక వర్గం, శేరిలింగంపల్లి నియోజకవర్గాల డివిజన్ పరిధిలో ఈ నెల 6వతేదిన మంత్రి 10.23 కోట్లతో అభివద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం సాయంత్రం 4:30 కి ఎల్ఐజిలోని వాటర్ ట్యాంక్ మైదానంలో బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జిహెచ్ఎమ్సి మేయర్ బొంతు రామ్మోహన్, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర రెడ్డి, మెదక్ ఎమ్మెల్సీ వి. భూపాల్ రెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హాజరుకానున్నారు. మంత్రి పర్యటన నే పథ్యంలో ఎల్ఐజిలోని సొసైటి ఆఫీస్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్ ం డి ల ం మాట్లాడుతూ ఈ నెల 6వ తేదిన మంత్రి 10కోట్ల రూపాయలతో అభివద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని, ఈ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ను విశ్వనగరంలో తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కషి చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వాల పాలనతో డివిజన్ అభివద్ధికి లక్షల రూపాయల నిధులు కావాలంటే అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వచ్చేదని, అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం అడగకముందే, ప్రజా సమస్యలు తెలుసుకుని డివిజన్ల అభివద్ధికి కోట్ల రూపాయల నిధులు ఇస్తున్నారని చెప్పారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 6నెలల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ సమస్యను పరిష్కరించారని, తాజాగా ఆయన వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తూ అన్నదాతలకు ఆనందాన్ని కలిగిస్తున్నారని స్పష్టం చేశారు. నీరు, విద్యుత్ సమస్యలను శాశ్వితంగా పరిష్కరించారని, విద్యుత్ సరఫరాకు విశేష కషి చేసినందుకు ట్రాన్స్ కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్ రావుకు అవార్డు దక్కడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఇంటింటికి నల్లా కోసం భారతి నగర్ డివిజన్కు 20కోట్లు కేటాయించడం జరిగిందని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ నెల 6న జరిగే మంత్రి కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి, కార్పొరేటర్ తోంట అంజయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ కుమార్ గౌడ్, టీఆర్ ఎస్ నాయకులు వి.ఆదర్శ్ రెడ్డి, బూన్, పరమేష్ యాదవ్, ఎల్ఐజి కాలనీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, జిహెచ్ఎమ్సి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

10
శుక్రవారం
5 | జనవరి
2018
www.manamnews.com
మనం మార్గం

భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ

1. గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) సింగ్‌భమ్ - జార్ఖండ్
2) బైలడిల్ల - చత్తీస్‌గఢ్
3) కియోంజహార్ - పశ్చిమ బెంగాల్
4) కుద్రేముఖ్ - కర్ణాటక

2. భారతదేశంలో అధికంగా లభించే ముడి ఇనుప ఖనిజం ఏది?
1) హెమటైట్ 2) మాగ్నటైట్
3) లియోనైట్ 4) సిడరైట్

3. ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల దేనికి ప్రసిద్ధి?
1) మాంగనీసు 2) రాగి
3) బాక్సైట్ 4) గ్రాఫైట్

4. బ్యాటరీల తయారీలో ఉపయోగించే ఖనిజం?
1) సీసం 2) రాగి
3) మాంగనీస్ 4) రాతినార

5. భారత్ నుంచి ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశం ఏది?
1) యూఎస్ఏ 2) ఇంగ్లండ్
3) దక్షిణాఫికా 4) జపాన్

6. ఏ ఖనిజం నుంచి అల్యూమినియం తయారుచేస్తారు?
1) మాంగనీస్ 2) బాక్సైట్
3) క్రోమైట్ 4) ముగ్గురాయి

7. బాక్సైట్ గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి?

గనులు	రాష్ట్రం
i. కమ్మన గండి	a) ఒడిశా
ii. కలహండి	b) మధ్యప్రదేశ్
iii. కొల్హాపూర్	c) కర్ణాటక
iv. కాట్ని	d) మహారాష్ట్ర

1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-a, iii-b, iv-d
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

8. సెరామిక్ వస్తువుల తయారీలో ఉపయోగించే ముడి సరుకు?
1) అభ్రకం 2) గ్రానైట్
3) ఫెల్డ్‌స్పార్ 4) బెరైటీస్

9. వైద్య అవసరాల కోసం ఉపయోగించే ఖనిజం?
1) ఫెల్డ్‌స్పార్ 2) మాంగనీస్
3) సున్నపురాయి 4) బెరైటీస్

10. బాక్సైట్ నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) జార్ఖండ్ 2) ఒడిశా
3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్

11. కిందివాటిలో విద్యుత్ నిరోధకం ఏది?
1) అభ్రకం 2) అల్యూమినియం
3) రాగి 4) వెండి

12. బైలడిల్ల దేనికి ప్రసిద్ధి?
1) రాగి 2) బొగ్గు
3) ఇనుము 4) బాక్సైట్

13. మండి దేనికి ప్రసిద్ధి?
1) జిప్సం 2) రాతి ఉప్పు
3) కియోనైట్ 4) ఫాస్ఫేట్

14. జిప్సంను అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
1) జార్ఖండ్ 2) చత్తీస్‌గఢ్
3) ఒడిశా 4) రాజస్థాన్

15. భారత్‌లో జిర్కోనియం లభించే ప్రాంతం?
1) విశాఖ తీరం 2) కేరళ తీరం
3) ముంబై తీరం 4) గుజరాత్ తీరం

16. థోరియం ఏ ఖనిజం నుంచి లభిస్తుంది?
1) యురేనియం 2) టిటానియం
3) జిర్కోనియం 4) మోనజైట్

17. భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?
1) నహర్ కాటియా 2) అంకాలేశ్వర్
3) దిగ్బాయ్ 4) నవగావ్

18. ఖేత్రి గనులు దేనికి ప్రసిద్ధి?
1) రాగి 2) బాక్సైట్
3) బంగారం 4) అభ్రకం

19. కిందివాటిలో సరికాని జత ఏది?
1) నహర్ కాటియా - అసోం
2) జ్వాలాముఖి - గుజరాత్
3) మిడ్నాపూర్ - పశ్చిమ బెంగాల్
4) లఖ్‌టంగ్ పుంగ్ - అరుణాచల్‌ప్రదేశ్

20. ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కాముల ఇసుక దిబ్బల్లో లభించే ఖనిజం ఏది?
1) థోరియం 2) జిర్కోనియం
3) యురేనియం 4) ఇల్మనైట్

21. పిచ్‌బ్లెండ్ ముడి ఖనిజం నుంచి లభించేది?
1) జిర్కోనియం 2) యురేనియం
3) థోరియం 4) టైటానియం

22. యురేనియం లభించే జాదుగూడ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) బిహార్ 2) రాజస్థాన్
3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్

23. చమురుశుద్ధి కర్మాగారాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) కొయలీ - గుజరాత్
2) బొంగైగావ్ - అసోం
3) బరౌని - జార్ఖండ్
4) హల్దియా - పశ్చిమ బెంగాల్

24. చమురు లభించే ప్రాంతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) రుద్రసాగర్ - ఒడిశా
2) అంకాలేశ్వర్ - గుజరాత్
3) మొరాన్ - అసోం
4) నారీమనం - తమిళనాడు

25. మానవుడు ఉపయోగించిన తొలి లోహం ఏది?
1) వెండి 2) జింక్
3) రాగి 4) సీసం

26. లిగ్నైట్ రకపు బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి చెందిన గనులు ఏవి?
1) రాణీగంజ్ 2) కొత్తగూడెం
3) ఝరియా 4) నైవేలీ

27. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) ఝరియా - జార్ఖండ్
2) రాణీగంజ్ - పశ్చిమబెంగాల్
3) తాల్చేర్ - చత్తీస్‌గఢ్
4) పెంచ్ లోయ - మధ్యప్రదేశ్

28. దేశంలో మొదటి బొగ్గు గని ఏది?
1) రాణీగంజ్ 2) ఝరియా
3) తాల్చేర్ 4) డాల్టన్‌గంజ్

29. దేశంలో అతిపెద్ద బొగ్గు గని ఏది?
1) కోర్బా 2) డార్జిలింగ్
3) ఝరియా 4) సింగ్రౌలి

30. మనదేశంలో ఎక్కువగా లభించే బొగ్గు రకం ఏది?
1) లిగ్నైట్ కోల్
2) బిట్యుమినస్ కోల్
3) ఆంత్రసైట్ కోల్ 4) పీట్

31. కోలార్, హట్టి గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
1) వజ్రాలు 2) రాగి
3) వెండి 4) బంగారం

32. పెన్సిల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
1) గ్రానైట్ 2) గ్రాఫైట్
3) ఫాస్ఫేట్ 4) డోలమైట్

33. థోరియం ఎక్కువగా లభించే రాష్ట్రం ఏది?
1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) మహారాష్ట్ర

34. ద్రవ బంగారం అని దేన్ని పిలుస్తారు?
1) పెట్రోలియం 2) ప్లాటినం
3) పైరైట్ 4) థోరియం

35. కిందివాటిలో గోండ్వానా బొగ్గు గనులు ఉన్న రాష్ట్రమేది?
1) తమిళనాడు 2) మధ్యప్రదేశ్
3) మేఘాలయ 4) హిమాచల్‌ప్రదేశ్

36. ఉదయ్‌పూర్ జిల్లాలోని జావర్ గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
1) సీసం 2) బాక్సైట్
3) జింక్ 4) బంగారం

37. మధ్యప్రదేశ్‌లోని పన్నా దేనికి ప్రసిద్ధి?
1) వజ్రాలు 2) ఇల్మనైట్
3) బాక్సైట్ 4) డోలమైట్

38. భంటిండా చమురు శుద్ధి కర్మాగారం ఉన్న రాష్ట్రం?
1) అసోం 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) పంజాబ్

39. చమురుశుద్ధి కర్మాగారాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) జామ్‌నగర్ - గుజరాత్
2) నుమాల్‌గిరి - కేరళ
3) పానిపట్ - హరియాణా
4) బినా - మధ్యప్రదేశ్

40. కిందివాటిలో కియోంజహార్ మాంగనీస్ గనులు ఉన్న రాష్ట్రం?
1) ఒడిశా 2) జార్ఖండ్
3) పశ్చిమబెంగాల్ 4) బిహార్

41. స్టెయిన్‌లెస్ స్టీల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
1) డోలమైట్ 2) క్రోమైట్
3) అల్యూమినియం 4) జింక్

42. కిందివాటిలో అణు ఖనిజం కానిది ఏది?
1) జిర్కోనియం 2) ఇల్మనైట్
3) బొగ్గు 4) టిటానియం

43. కిందివాటిలో అలోహ ఖనిజం కానిది ఏది?
1) మాంగనీస్ 2) మైకా
3) ముగ్గురాయి 4) రాతినార

44. కిందివాటిలో మెరిసే ఖనిజం ఏది?
1) సున్నపురాయి 2) నికెల్
3) టంగ్‌స్టన్ 4) మైకా

45. అత్యంత నాణ్యమైన బొగ్గు ఏది?
1) ఆంత్రసైట్ 2) బిట్యుమినస్
3) లిగ్నైట్ 4) పీట్

46. బ్రౌన్‌కోల్ అని దేన్ని పిలుస్తారు?
1) బిట్యుమినస్ 2) పీట్
3) లిగ్నైట్ 4) ఆంత్రసైట్

47. బంగారం ఏ శిలల్లో లభిస్తుంది?
1) అవక్షేప శిలలు 2) బసాల్ట్ శిలలు
3) క్వార్ట్జ్ శిలలు 4) నీస్ శిలలు

48. కాంబె చమురు క్షేత్రాలు ఉన్న రాష్ట్రం?
1) అసోం 2) మహారాష్ట్ర
3) ఒడిశా 4) గుజరాత్

49. కిందివాటిలో రాతినార అని దేన్ని పిలుస్తారు?
1) జనపనార 2) సున్నపురాయి
3) ఆస్‌బెస్టాస్ 4) డోలమైట్

50. ఇనుప గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

గనులు	రాష్ట్రం
i. సేలం	a) మహారాష్ట్ర
ii. కోజికోడ్	b) తమిళనాడు
iii. కమ్మన్‌గండి	c) కేరళ
iv. రత్నగిరి	d) కర్ణాటక

1) i-a, ii-d, iii-b, iv-c
2) i-c, ii-d, iii-b, iv-a
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-c, iii-d, iv-a

51. ఇనుప ఖనిజ గనులకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
1) మయూర్‌భంజ్ - ఒడిశా
2) చిత్రదుర్గ్ - కర్ణాటక
3) సుందర్‌గఢ్ - పశ్చిమబెంగాల్
4) చంద్రాపూర్ - మహారాష్ట్ర

52. భాండారా క్రోమైట్ గని ఉన్న రాష్ట్రం?
1) కర్ణాటక 2) బిహార్
3) ఒడిశా 4) మహారాష్ట్ర

53. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

బొగ్గు గనులు	రాష్ట్రం
i. చంద్రలోయ	a) మేఘాలయ
ii. మాకుమ్	b) ఉత్తరప్రదేశ్
iii. ధర్మగిరి	c) హిమాచల్‌ప్రదేశ్
iv. నామ్‌చిక్	d) అసోం

1) i-b, ii-a, iii-d, iv-c
2) i-b, ii-d, iii-a, iv-c
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-c, ii-a, iii-d, iv-b

54. చమురు లభించే మూమ్‌భాగ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) త్రిపుర 2) అసోం
3) గుజరాత్ 4) మహారాష్ట్ర

55. కిందివాటిలో పశ్చిమ బెంగాల్‌కు చెందని బొగ్గు గని ఏది?
1) డార్జిలింగ్ 2) బుర్ద్వాన్
3) హజారీబాగ్ 4) పురూలియా

56. కోసంబ చమురు లభించే ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) త్రిపుర 4) అసోం

57. వార్దా లోయ ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
1) జింక్ 2) బొగ్గు
3) రాగి 4) అభ్రకం

58. కిందివాటిలో ఒడిశాకు చెందని బొగ్గు గని?
1) చిరిమిరి 2) సుందర్‌గఢ్
3) సంబల్‌పూర్ 4) హిమగిరి

59. హీరా, పొన్న చమురు బావులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) అసోం 2) పశ్చిమ బెంగాల్
3) అరుణాచల్‌ప్రదేశ్
4) మహారాష్ట్ర

60. డేగనా ప్రాంతం ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
1) బొగ్గు 2) చమురు
3) టంగ్‌స్టన్ 4) నికెల్

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 4;	6) 2;	7) 3;	8) 3;
9) 4;	10) 2;	11) 1;	12) 3;
13) 2;	14) 4;	15) 2;	16) 4;
17) 3;	18) 1;	19) 2;	20) 4;
21) 2;	22) 4;	23) 3;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 1;
29) 3;	30) 2;	31) 4;	32) 2;
33) 3;	34 1;	35) 2;	36) 3;
37) 1;	38) 4;	39) 2;	40) 1;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 1;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 4;	51) 3;	52) 4;
53) 3;	54) 1;	55) 3;	56) 2;
57) 2;	58) 1;	59) 4;	60) 3.

మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

పాలిటీ

1. **కిందివారిలో మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేని వారెవరు?**
   1) ఎన్నికైన సభ్యులు
   2) కోఆప్షన్ సభ్యులు
   3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
   4) మండలానికి చెందిన సర్పంచ్‌లు
2. **పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది?**
   1) సిబ్బంది నియామకం
   2) అకౌంట్ల తనిఖీ
   3) నిధుల మంజూరు 4) పైవన్నీ
3. **స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో పేర్కొన్నారు?**
   1) మింటో మార్లే చట్టం - 1909
   2) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ చట్టం - 1919
   3) భారత ప్రభుత్వ చట్టం - 1935
   4) భారత స్వాత్రంత్య చట్టం - 1947
4. **ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?**
   1) అశోక్ మెహతా కమిటీ
   2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
   3) వసంతరావ్ నాయక్ కమిటీ
   4) రాజమన్నార్ కమిటీ
5. **కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం - 1992కి సంబంధించిన అంశం ఏది?**
   1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రాథమిక విద్య, సామాజిక అడవులు లాంటి అనేక అంశాలు చేర్చారు
   2) నిర్దేశించిన సమయంలో అన్ని స్థానాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన
   3) పంచాయతీల్లోని స్థానాల్లో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయింపు
   4) పంచాయతీ సభ్యుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం తీసుకురావడానికి వారికి జీతం ఇవ్వడం
6. **జతపరచండి**
   జాబితా-1
   i) సామాజికాభివృద్ధి పథకం
   ii) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం
   iii) పంచాయతీరాజ్ వ్యవస్థ
   iv) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ
   జాబితా - 2
   a. 1959 అక్టోబర్ 2
   b. 1993 ఏప్రిల్ 24
   c. 1952 అక్టోబర్ 2
   d. 1953 అక్టోబర్ 2
   1) a-iv, b-iii, c-ii, d-i
   2) a-iii, b-iv, c-i, d-ii
   3) a-ii, b-iii, c-iv, d-i
   4) a-iii, b-i, c-iv, d-ii
7. **భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?**
   1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్ర స్థాయిని కలిగి ఉండటం
   2) స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు
   3) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది
   4) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది
8. **పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసు కానిది ఏది?**
   1) పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనడం
   2) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
   3) రాజ్యాంగపరమైన రక్షణ
   4) జిల్లా పరిషత్‌లకు పరిమిత అభివృద్ధి కార్యక్రమ విధులు
9. **పెసా చట్టం - 1996ను ఎవరి సిఫారసుల మేరకు రూపొందించారు?**
   1) దిలీప్‌సింగ్ భూరియా
   2) దంత్‌వాలా 3) వివిస్ రమాదేవి
   4) ఎం.టి.రాజు
10. **జిల్లా ప్రణాళికా కమిటీ గురించి ఏ రాజ్యాంగ ప్రకరణలో పేర్కొన్నారు?**
    1) 243 (ఎ) 2) 243 (జెడ్ బి)
    3) 243 (జెడ్ సి) 4) 243 (జెడ్ డి)
11. **కిందివాటిలో సరైన జత ఏది?**
    ఎ) అశోక్ మెహతా కమిటీ - రెండంచెల వ్యవస్థ
    బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ - న్యాయ పంచాయతీలు
    సి) హన్మంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
    డి) దంత్‌వాలా కమిటీ - బ్లాక్ లెవల్ ప్రణాళిక
    1) ఎ, బి 2) సి, డి
    3) ఎ, బి, సి, డి 4) పైవేవీకావు
12. **పంచాయతీల పనితీరు బలహీనపడటానికి కారణం?**
    1) నిర్ణీత కాలానికి సక్రమంగా ఎన్నికలు నిర్వహించకపోవడం
    2) విధులను సక్రమంగా నిర్వహించకపోవడం
    3) అవసరమైన విధులు, నిధులను అధికారులకు ఇవ్వకపోవడం
    4) పైవన్నీ
13. **గ్రామసభకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?**
    1) 1994లో ప్రకరణ 243 (ఎ) పంచాయతీ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఏర్పాటు
    2) ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది
    3) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
    4) పైవన్నీ సరైనవే
14. **కిందివాటిలో గ్రామపంచాయతీ తప్పనిసరి విధి ఏది?**
    1) గ్రామ పారిశుధ్య నిర్వహణ
    2) జనన, మరణాల నమోదు
    3) స్మశాన వాటికల నిర్వహణ
    4) పైవన్నీ
15. **73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన అధికరణలోని లేని అంశం ఏది?**
    1) మూడంచెల పంచాయతీ వ్యవస్థ
    2) కుల పంచాయతీల స్థాపన
    3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాల్లో రిజర్వేషన్
    4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన
16. **పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?**
    1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్
    3) చౌదరి చరణ్‌సింగ్ 4) వీపీ సింగ్
17. **1964లో భారతదేశంలో నెలకొల్పిన తొలి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?**
    1) ఢిల్లీ 2) బాంబే
    3) మద్రాస్ 4) హైదరాబాద్
18. **కిందివాటిలో గ్రామపంచాయతీ అధికారం ఏది?**
    1) పన్నులు విధించడం, ఖర్చు చేయడం
    2) శాంతిభద్రతలను కాపాడటం
    3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందే అధికారం ఉంది
    4) ప్రభుత్వం అనుమతి పొందిన విధంగా పన్నులు, ఫీజుల వసూళ్లు, ఖర్చు చేయడం
19. **చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?**
    1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
    2) స్టేట్ ఆడిట్ సంచాలకులు
    3) అకౌంటెంట్ జనరల్
    4) ట్రెజరీలు, లెక్కల సంచాలకులు
20. **గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?**
    1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
    2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది
    3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
    4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది
21. **కిందివాటిలో గ్రామ పంచాయతీ విధించి, వసూలు చేసే పన్ను ఏది?**
    1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను
    3) వృత్తి పన్ను 4) ఇంటి పన్ను
22. **మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?**
    1) కార్యనిర్వాహక విభాగం
    2) చర్చా విభాగం 3) న్యాయ విభాగం
    4) అర్ధ న్యాయ విభాగం
23. **సర్పంచ్‌ను ఏ విధంగా తొలగిస్తారు?**
    1) అవిశ్వాస తీర్మానం
    2) మండల పరిషత్ తీర్మానం
    3) గ్రామసభ తీర్మానం
    4) జిల్లా కలెక్టర్ ఆదేశం
24. **ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కిందివాటిలో తొలిసారిగా ఏ స్థానిక ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశారు?**
    1) మండల వ్యవస్థ
    2) పంచాయతీరాజ్ వ్యవస్థ
    3) మున్సిపల్ వ్యవస్థ 4) పైవన్నీ
25. **నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాపన?**
    1) రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా తన గెజిట్‌లో ప్రకటించాలి
    2) మున్సిపల్ కమిషనర్ ఆమోదం తప్పనిసరి
    3) జిల్లా కలెక్టర్ ఆమోదం తప్పనిసరి
    4) పైవేవీకాదు
26. **జిల్లా పరిషత్.. అభివృద్ధి పనులతోపాటు కిందివాటిలో దేనికి కూడా బాధ్యత వహిస్తుంది?**
    1) నియంత్రణ పనులు
    2) సాధారణ నిర్వర్తిత పనులు
    3) పై రెండూ 4) పైవేవీ కాదు
27. **బల్వంతరాయ్ మెహతా కమిటీని దేని పనితీరును అధ్యయనం చేయడానికి నియమించారు?**
    1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
    2) పంచాయతీరాజ్ వ్యవస్థ
    3) గ్రామీణాభివృద్ధి పాలన
    4) సమాజాభివృద్ధి కార్యక్రమం
28. **కిందివాటిలో ప్రజాస్వామ వికేంద్రీకరణకు జరిగిన ప్రయత్నం ఏది?**
    1) సమాజాభివృద్ధి కార్యక్రమం
    2) జాతీయ విస్తరణ సేవ
    3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) పైవన్నీ
29. **గ్రామసభకు గ్రామపంచాయతీ సభ్యులను రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రం?**
    1) పశ్చిమ బెంగాల్ 2) మధ్యప్రదేశ్
    3) కర్ణాటక 4) ఒడిశా
30. **పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు?**
    1) రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ద్వారా
    2) పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా
    3) ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా
    4) భారత రాజ్యాంగం ద్వారా
31. **73, 74వ రాజ్యాంగ సవరణల ఉమ్మడి లక్షణాలు ఏవి?**
    1) ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు తప్పనిసరి రిజర్వేషన్లు, బీసీలకు ఐచ్ఛిక రిజర్వేషన్లు
    2) స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీ సూచనకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
    3) జమ్ముకశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్‌ల్లోని కొండ ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాకు, నిబంధన 244లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు ఈ సవరణలు వర్తించవు
    4) పైవన్నీ
32. **కిందివాటిలో సరైంది ఏది?**
    1) పంచాయతీరాజ్ సంస్థలను స్ఫూర్తిమంతంగా, స్వయంపోషకత్వంగా, స్వావలంబనతో రూపొందించాలని సర్కారియా సంఘం పేర్కొంది. దేశానికి అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.
    2) 1988లో పి.కె.తుంగన్ నాయకత్వంలో రాజీవ్‌గాంధీ ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని నియమించారు
    3) జిల్లా ప్రణాళికల రూపకల్పనలో అనుసరించిన పాలనా రాజకీయ వ్యవస్థ ఏర్పాటును సూచించాలని ఆ ఉప సంఘాన్ని కోరారు
    4) పైవన్నీ సరైనవే
33. **కిందివాటిలో సరైంది ఏది?**
    1) మౌర్యుల కాలంలో గ్రామాధికారిని గ్రామణ్ అని 10 గ్రామాలను పరిపాలించే గ్రామాధికారిని దశగ్రామణ్ అని పిలిచేవారు
    2) చోళుల పరిపాలన కాలంలో స్థానిక పాలన పటిష్టంగా ఉన్నట్టు మొదటి పరాంతకుడు వేసిన ఉత్తర మేరూర్ శాసనం తెలియజేస్తోంది
    3) రాయల్ కమిషన్ సిఫారసుల మేరకు 1909 మింటో - మార్లే సంస్కరణల చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ప్రతినిధులను ఎన్నుకునే విధానం వచ్చింది
    4) పైవన్నీ సరైనవే
34. **అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?**
    1) 1977 డిసెంబర్‌లో అప్పటి జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 132 సిఫారసులతో 1978 ఆగస్టులో నివేదికను సమర్పించింది.
    2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీని ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 15000-20,000 జనాభా ఉన్న గ్రామాలను మండల పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి
    3) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానం ఆంధ్రప్రదేశ్
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4;	2) 4;	3) 3;	4) 2;
5) 4;	6) 2;	7) 1;	8) 4;
9) 1;	10) 4;	11) 3;	12) 4;
13) 4;	14) 4;	15) 2;	16) 2;
17) 1;	18) 4;	19) 2;	20) 1;
21) 4;	22) 2;	23) 4;	24) 2;
25) 1;	26) 3;	27) 4;	28) 4;
29) 2;	30) 1;	31) 4;	32) 4;
33) 4;	34) 4.		

ప్రవేశాలు

ఎన్‌పీటీఐ - నాగ్‌పూర్‌లో పీజీడీసీ కోర్సు

నేషనల్ పవర్ ప్లాంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ - (ఎన్‌పీటీఐ) - నాగ్‌పూర్.. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు (థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అర్హత: మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఈఈఈ)/పవర్ ఇంజనీరింగ్‌లో బీటెక్/బీఈ లేదా తత్సమానం. ఆయా కోర్సులు ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ఎన్‌పీటీఐ నాగ్‌పూర్ పేరిట నాగ్‌పూర్‌లో చెల్లేలా తీసిన రూ.1500 డీడీతోపాటు దరఖాస్తు ప్రింటవుట్‌ను 'ద ప్రిన్సిపాల్ డైరెక్టర్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్), సౌత్ అంబజారి రోడ్, గోపాల్ నగర్, నాగ్‌పూర్-440022'కు పంపాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: మే 11, 2018 నుంచి జూన్ 10, 2018 వరకు
ప్రవేశపరీక్ష: జూలై 3, 2018
వెబ్‌సైట్: w

మురికికాలువల నిర్మాణం త్వరగా చేపట్టాలి

- **ఆర్ అండ్ బి ఏఈ శ్రీనివాస్**



మిరుదొడ్డి, జనవరి 4, మనం న్యూస్ః మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న మురికి కాలువల నిర్మాణాన్ని ఆర్ అండ్ బి ఏఈ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీని వాస్ మాట్లాడుతూ మురికికాలువల నిర్మాణంలో భాగంగా కొంత మంది స్టే తీసుకురావడంతో అక్కడ పనులను నిలిపి వేయడం జరిగిం దన్నారు. గ్రామ పంచాయతి అధికారులు స్టే తెచ్చిన వారితో మాట్లాడి స మస్య పరిష్కరించినట్లయితే నిర్మాణాలను చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూ చించారు. ఇప్పటికీ జరుగుతున్న మురికికాలువ పనుల్లో నాణ్యతా ప్ర మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా ఎక్క డైనా స్టే లేని దగ్గర ము రికికాలువలు నిర్మించాలన్నారు. మురికి కాలువ ల నిర్మాణంలో గ్రామ పంచాయతి అధికారులు, ప్రజలు సహకరించాల న్నారు. మురికి కాలు వల్లో నాణ్యతా ప్రమాణాలు చేపట్టి త్వరగా మురికి కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ఆయనవెంట కాంట్రాక్టర్ దుంపలపల్లి శ్రీనుతోపాటు పాల్గొన్నారు.

ఫయాజ్‌నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

- **టి. మాస్ పట్టణ ఛైర్మన్ కె. రాందాస్**



టి. మాస్ సర్వే చేస్తున్న దృశ్యం

సదాశివపేట, జనవరి 4, మనం న్యూస్ః సదాశివపేట పట్టణంలోని ఫయాజ్‌నగర్ బస్తీలో గురువారం తెలంగాణ ప్రజా సామాజిక ఐక్య సం ఘాల వేధిక (టి. మాస్) ఆధ్వర్యంలో బస్తీ స మస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా టి. మాస్ స్టీరింగ్ కమిటి సభ్యులు వి. ప్రవీణ్ కుమార్, టి. మాస్ పట్టణ ఛైర్మెన్ కె. రాందాస్, మాట్లాడుతూ ఫయాజ్ నగర్ బస్తీలో గత కొన్ని సంవత్సరాల నుంచి బస్తీలో నివాసం ఉంటున్న బడుగుబలహీన వర్గాలకు మంచి నీటి సమస్య, మురికి కాలువలు, సిసి రోడ్లులేక బస్తీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫయాజ్‌నగర్ కాలనిలో సిసి రోడ్డు, మురికి కాలు వలు, మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పోరెషన్స్ ద్వార నిరుద్యోగ యువతకు లోన్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టి. మాస్ నాయకులు ఎస్.కె. మౌలాలి, అనిల్, సుధాకర్, పాష, అబ్దుల్ రషీద్, శివకుమార్, రఫీయోద్దిన్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే వేడుకలు



మాట్లాడుతున్న బిజేపీ మండల అధ్యక్షులు

జహీరాబాద్ రూర ల్, జనవరి 04, మనం న్యూస్ః భారత దేశ మొట్ట మోదటి ఉపాధ్యాయురా లుగా సావిత్రీ బాయి పూలే 187వ జయంతిని పురస్కరించు కొని జహీ రాబాద్‌లో బిజేపీ ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధీర్ బండారీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను జహీరాబాద్ పట్టణంలోని మానిక్ ప్రభు పాఠశాలలో నిర్వ హించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వరా ్గలలో జన్మించి అతి పిన్న వయస్సులో వివాహం చేసుకొని భర్త పూలే రావు ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి భారతదేశంలోనే మొట్ట మొదట మహిళా టీచర్‌గా నియమితులయ్యారు. అందుకే ఆమె యావత్ మహిళ లోకానికి నిదర్శనముగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ బిజేపీ మండల అధ్యక్షులు విశ్వనాథ్‌యాదవ్, న్యాల్‌కల్ మండల అధ్యక్షులు అశోక్‌పాటిల్, నాయకులు గాజుల నాగేందర్, బక్కన్న, మొగులయ్య, అరుణ్, మరియు మాణిక్ ప్రభు పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములు లాక్కోవడం అన్యాయం



డీపీఓకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సిద్దిపేట టౌన్, జనవరి 4, మనం న్యూస్ః డబుల్‌బెడ్‌రూంల పేరిట గత ప్రభుత్వాలు ఇచ్చిన భూమిని లాక్కొని దళితుల జీవితాల్లో చీకట్లు నింపొద్దని కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ మీసం నాగరాజు అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో డిపిఓ సురేష్‌బాబుకు ఇండ్ల నిర్మాణం పేరిట దళితుల భూములను లాక్కోవడం అన్యాయమని, ఆ చర్యలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ బద్దిపడిగగ గ్రామానికి చెందిన తప్పెట రాజుతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవ త్సరా ల క్రితం ప్రభుత్వమే భూమిని కొనుగోలు చేసి ఎస్సీ కాలనీని నిర్మించి ఇండ్లను ఇచ్చిందని, కా లక్రమేణా కొన్ని కూలిన ఇండ్లను తొలగించి వాటి స్థానంలో నూతన ఇండ్లను నిర్మించుకొంటుండగా పర్మిషన్ పేరుతో లబ్ధిదారులను అధికారులు వేధిస్తున్నారని, పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే నోటీసులు ఇచ్చారనివా పోయారు. అదేం అనడిగితే ఆ స్థలాన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్లకు కేటాయించామ నిబదులి స్తున్నామని, ఎవరికో సంతోషాన్ని ఇవ్వడం కోసం దళితుల జీవితాల్లో చీకట్లు నొంపొద్దని వేడుకు న్నారు. ప్రభుత్వం వెంటనే ఆ చర్యలను ఉపక్రమిం చుకోవాలని లేనియె డల ఎస్సీ, ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీష న్‌కు వెళ్ళి కేసులు వేస్తామని హెచ్చరించారు. అనం తరం డిపిఓ స్పందించి గ్రామ సెక్రటరీతో చరవా ణిలో మాట్లాడుతూ వివాదానికి సంబంధించిన కాలనీ గతంలో ప్రభుత్వమే ఇచ్చింది కాబట్టి ఇండ్ల నిర్మాణంలో జోక్యం చేసుకోవద్దని, కావాల్సిన పత్రా లు తీసుకొని పర్మిషన్ ఇవ్వాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నమూండ్ల వినోద్, బాధితులు సురేష్, కర్ణాకర్, యాదయ్య, సాయి, రేణవ్వ, ఎల్లవ్వ, లక్ష్మి పాల్గొన్నారు.

మంత్రికి, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ ఛైర్మన్



శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఎంసి ఛైర్మన్

మిరుదొడ్డి, జనవరి 4, మనం న్యూస్ః హైదరాబాద్‌లోని జలసౌధలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ సోలిపేట రామలింగారెడ్డికి గురువారం మిరుదొడ్డి మండల ఏఎంసి ఛైర్మన్ నంట బాపురెడ్డి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిరుదొడ్డి మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న గోదాం నిర్మాణ పనుల గురించి, గోదాంలో ధాన్యాన్ని ఆరబెట్టడానికి సిసి రోడ్ల నిధుల మంజూరుపై, మిరుదొడ్డి మండల అభివృద్ధిపై చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏఎంసి ఛైర్మన్ నంట బాపురెడ్డి మనం న్యూస్‌తో మాట్లాడుతూ అభివృద్ధి కోసం అడగగానే నిధులు మంజూరు చేస్తామన్న మంత్రి హరీష్ రావుకు, రామలింగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో దుబ్బాక నియోజకవర్గం అన్నింటా ముందంజలో ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న ఇలాంటి నాయకులు ఉండడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో టీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసి టీఆర్ఎస్‌ను ఎదురులేని శక్తిగా నిలుపుతామన్నారు. ఆయన వెంట తొగుట ఏఎంసి ఛైర్మన్ బక్కి కనకయ్య, చేగుంట ఏఎంసి ఛైర్మన్ గడ్డమీది సుజాత, దౌల్తాబాద్ టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకులు రఘుపతితోపాటు తదితరులు ఉన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలను కవులు కళాకారులు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న పద్మనాభునిపల్లి సర్పంచ్ ముక్కపల్లి శ్రీనివాస్

దుబ్బాక , జనవరి 4, మనం న్యూస్ః కూడవెల్లి జాతరలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో కవులు, కళాకారులు, కళాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పద్మనాభునిపల్లి సర్పంచ్ ముక్కపల్లి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం కూడవెల్లిలో ఈనెల 16 నుండి జరిగే జాతరలో కవులు, కళాకారులు, కళాభిమానుల పెద్ద ఎత్తున హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ బోనాలు, డప్పుబృందం, డోలుదెబ్బ, యక్షగానము, గుస్సడి, ఒగ్గుకథ, దాసరి భాగవతము, బైండ్ల కథ, బుడగజంగాలు, కోలాటం వంటివి ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు 99082 37658, 96522 97740 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పల్లె మహి పాల్, ప్రశాంత్, గోపి నరేష్, కొమ్ము శంకర్, చిట్టిపాక యాదగిరి, బండకాడి గణేష్, ఇనుప సురేష్, సుంచు బిక్షపతి, శ్రీరాం చామంతి, జంగం ధనలక్ష్మి, పూజ, రేవతిలు పాల్గొన్నారు.

7న నిర్వహించే ఆయుత ధర్మదీక్ష సభను విజయవంతం చేయాలి



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయుల బృందం

రేగోడ్ ,జనవరి 4 , మనం న్యూస్ ః సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్దరించడం కోసం ఈ నేల 7 తేదిన గజ్వేల్ పట్టణంలో నిర్వహించే ఆయుత దర్మదీక్ష సభను విజయవంతం చేయాలని మండల సిపిఎస్ అధ్యక్షులు సాయిలు అన్నారు.గురువారం మండల కేంద్రమైన రేగోడ్‌లో ఉపాధ్యాయ బృం దంతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.సిపిఎస్ విధానాన్ని వెం టనే ప్రభుత్వం రద్దు చేయాలని లేని యేడల దర్నాలను ఉద్రిక్తం చేస్తామని అన్నారు.ఈ నేల నిర్వహించే ఆయుత దర్మదీక్ష సభకు మండలంలోని ఉపా. ద్యాయులు సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యరద్శి ఎస్.రాములు , ఉపాద్యాక్షులు నజీర్ , కోశాధికారి వీరప్ప , ఉపాద్యాయుల బృంధం తదితరులు పాల్గోన్నారు.

వేద పాఠశాల విద్యార్థులకు బహుమతులు

కొండపాక, జనవరి 4, మనం న్యూస్ః సిద్దిపేటలో అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీలలో పాల్గొన్న వేద పాఠశాల విద్యార్థులకు బహుమతులు లభించాయి. పాఠశాలకు చెందిన హర్షద్‌బాబు, యశ్వంత్, సాయిచం దులు బహుమతులకు ఎంపికయ్యారు. ఈనెల హైదరాబాద్‌లోని గచ్చిబౌలీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



గ్రామ పంచాయతి భవనానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

నంగునూరు, జనవరి 4, మనం న్యూస్ః గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పి వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య అన్నారు. గురువారంనాడు మండల పరిధిలోని కొండంరాజుపల్లిలో ఫంక్షన్ హాల్, నూతన గ్రామ పంచాయతి భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడానికి ముందుకెళ్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తూ రైతుల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటల కరెంటు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాలపు నర్సింలు, పిఎసిఎస్ ఛైర్మన్‌లు కోల రమేష్‌గౌడ్, ఎడ్ల సోమిరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు కిష్టారెడ్డి, సర్పంచ్ కనకయ్య, మాజీ సర్పంచ్ మాధవరెడ్డిలతోపాటు నాయకులు కనకయ్య, బ్రహ్మాచారి, తిరుపతి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రం, నర్సింహాచారి, సత్తయ్య, వీరయ్య, నాగయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే ప్రభుత్వ లక్ష్యం

- జెడ్పీవైస్ ఛైర్మన్ రాగుల సారయ్య



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నంగునూరు, జనవరి 4, మనం న్యూస్ః మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో జెడ్పివైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొని వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.వెంకటాపూర్‌లో అసంక్రమిత వ్యాధుల సమగ్ర ఆరోగ్య పరీక్షల (ఎన్‌సిడి) ఉచిత శిభిరం నిర్వహించారు. పేద ప్రజలందరికి కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఉచిత పరీక్షలు చేయించుకున్నవారికి వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి షుగర్, బిపి, గుండె, పక్షవాతం రోగులకు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చూడాలని, దీంతోపాటు కేసీఆర్ కిట్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందుతుందన్నారు. గుండె, క్యాన్సర్ సంబంధిత వ్యాధులతో అనేక మంది ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు. ఏవైనా రోగ లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ క్యాంపులో 289 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ దేశిరెడ్డి, సర్పంచ్ ఎల్లంకి గీత వెంకట్‌రెడ్డి, జెడ్పిటిసి రేకులపల్లి మంజుల సంతోష్‌రెడ్డి, ఎస్ఇఓ శ్రీనివాస్‌రెడ్డి, పిహెచ్‌ఎన్ సుందరి, ఎల్‌టి విజయ్‌లతోపాటు వివిధ సెంటర్ల హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు ముందుకు సాగాలి

- ప్రధానోపాధ్యాయులు రవిందర్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు



సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు

దుబ్బాక రూరల్, జనవరి 4, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి పెద్దపీట వేస్తుందని, కేజి టు పిజి ఉచిత విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను ఎంతో గొప్పగా అభివద్ధిచేస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లచ్చపేట ప్రధానోపాధ్యాయులు రవిందర్‌కుమార్ అన్నారు. బుధవారం రోజున పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో 10వ తరగతి వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం కావాలనే విషయాన్ని తల్లిదండ్రుల ఆధ్వర్యంలో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి మార్చిలో జరగబోయే వార్షికపరీక్షల కోసం వారి పిల్లలను బాగా చదివేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యార్థుల చదువుల కోసం తల్లిదండ్రులు మూడు నెలలపాటు ఇంటిలో ఉన్న డిష్ కనెక్షన్‌లను తొలగించి పరీక్షలకు సిద్ధం అయ్యేట్లు చూసుకోవాలన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేస్తున్నందున తల్లిదండ్రులందరూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులంతా ఎంతో కషి చేస్తున్నారని, దీనికి తల్లిదండ్రులు సహకరించినట్లయితే పాఠశాలలో శతశాతం సాధించి పాఠశాలను ముందుంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసి ఛైర్మన్ గాజుల ప్రభాకర్, సిఆర్‌పి నవీన్ కుమార్, పిఇటి నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు గోపాల కిషన్, రవిందర్, ముజిబ్ అలీ, నాగేశ్వర్, విద్‌మౌళి, రమేష్, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని బయటి వ్యక్తులకు విక్రయిస్తే కఠిన చర్యలు

- డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు



రేషన్ షాపులో తనిఖీ చేస్తున్న డిఎస్‌ఓ

దుబ్బాక రూరల్, జనవరి 4, మనం న్యూస్ః రేషన్ బియ్యాన్ని బయటి వ్యక్తులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారంనాడు ఆయన దుబ్బాకలోని రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లర్లు కానీ, రేషన్ కార్డుదారులుగానీ ఇతర బయటి వ్యక్తులకు అమ్ముతున్నట్లు తమకు సమాచారం అందిందని, ఇది మరోసారి పునరావృతమైతే రైస్‌మిల్లర్లపై, రేషన్ కార్డు హోల్డర్లపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతి కిలో బియ్యానికి రూ. 26 ఖర్చు చేసి లబ్ధిదారునికి కేవలం రూ. 1కే అందించడం జరుగుతుందని, ఇలాంటి బియ్యాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే సహించేది లేదన్నారు. అంతేకాకుండా రేషన్ డీలర్లు ప్రతి నెల వినియోగదారులకు 1-13వ తేదిలోగా బియ్యం ఖచ్చితంగా పంపిణీ చేయాలని, ప్రతి లబ్ధిదారు తమ బియ్యాన్ని తీసుకొని వెళ్ళేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం రవిందర్, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మంద లక్ష్మారెడ్డి, రేషన్ డీలర్లు రాజం, రాజు ఉన్నారు.

దేవేందర్‌రెడ్డి ఎదుగుదలను ఓర్వలేకనే అక్రమ ఆరోపణలు



విలేకరులతో మాట్లాడుతున్న కనకరాజు మాదిగ

సిద్ధిపేట టౌన్, జనవరి 4, మనం న్యూస్ః అనుక్షణం ప్రజల, దళితుల సంక్షేమానికి పాటుపడుతున్న డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డికి ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకొ కొంత మంది కులం పేరును అడ్డుపెట్టుకొని ఇబ్బందులు కల్గించాలని చూస్తున్నారని దళిత నాయకులు జువన్న కనకరాజు మాదిగ ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుండి ప్రజలతో సత్సంబంధాలను నెరవేర్పుతూ ప్రజల ద్వారా ఎన్నికల్లో గెలుపొంది ప్రజా సేవలో మమేకమై ముందుకు సాగుతుంటే రాజకీయంగా దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కొండపాకలో జరిగిన సంఘటనలో దళిత కులానికి చెందిన బర్రె శ్రీనివాస్, సంపత్‌లు కావాలని తాగిన మత్తులో చిట్టి దేవేందర్‌రెడ్డిపై అసభ్య పదజాలాన్ని ఉపయోగించడమే కాకుండా వారు దళిత కులానికి చెందిన వారిమని, ఎస్సీ, ఎస్టీ కేసులునమోదు చేస్తామని ఆయనను బెదిరించడం సరికాదన్నారు. కులం పేరుతో ఇతరులను ఇబ్బంది పెట్టాలని చూస్తున్న వీరి వైఖరిని చూస్తుంటే వారు దళితకులంలో ఎందుకు పుట్టారా అనే భావన కలుగుతుందన్నారు. అట్రాసిటీ పదాన్ని చీటికీ, మాటికి వినియోగించడం తగదన్నారు. కులపెద్దల సమక్షంలోనూ వారు దేవేందర్‌రెడ్డిపట్ల వ్యవహరించిన తీరు బాగోలేదని, స్వార్ధం కోసం వేరే వారి మెప్పుకోసమే వారు ఈ పని చేస్తుండొచ్చని ఆరోపించారు. ఒకానొక సమయంలో దేవేందర్‌రెడ్డిని వాడుకొని, ఇప్పుడు కులం పేరుతో దూషించడం ఎంత వరకు సమంజసమని, కులం పేరుతో దూషించే నైజమే దేవేందర్‌రెడ్డి దగ్గర ఉంటే ఇన్నాళ్ళూ ఆయన వెంట ఎందుకు తిరిగారని ప్రశ్నించారు. గతంలో ఇదే సామాజిక వరాఖాల్లో పాలుపంచుకుంటూ ఏ కష్టం వచ్చినా పెద్దన్నగా తోడుండే దేవేందర్‌రెడ్డిని వ్యక్తిగత కక్ష్యతో దూషించడం తగదన్నారు. దేవేందర్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపించేందుకు మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎర్ర మహేందర్ మాదిగ, చెప్యాల కిట్టు మాదిగ, ధర్మానందం మాదిగ, వంగ ప్రసాద్, యాటెల్లి ప్రేమ్, మందాల రవి మాదిగలు ఉన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి



కొండపాక, జనవరి 4, మనం న్యూస్ః విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందని, ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా పనిచేయాలన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని దుద్దెడ, లకుడారం పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. దుద్దెడ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేకమైన క్లాసులను ఆమె తనిఖీ చేసి విద్యార్థులకు ప్రశ్నలు సంధించి జవాబు రాబట్టారు. ఉపాధ్యాయులు సరైన సమయానికి వస్తున్నారని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం లకుడారం పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్రిప్‌ను పరిశీలించారు. పాఠశాలలో నిత్యం జరిగే ప్రార్ధనలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలలో జరిగే ప్రార్ధనలో పాల్గొనాలని ఆమె సూచించారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ కార్యదర్శి తాటికొండ రవి

సిద్దిపేట టౌన్, జనవరి 4, మనం న్యూస్ః విద్యార్థిపై దాడికి కారణమైన బ్రిలియంట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి డిమాండ్ చేశారు. గురువారం బ్రిలియంట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏడి సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి చంద్లాపురం మధుతో కలిసి వారు మాట్లాడుతూ గత శనివారం బ్రిలియంట్ స్కూల్‌లో ఆంజనేయులు అనే 10వ తరగతి విద్యార్థి అజ్ఞాత వ్యక్తుల ద్వారా ప్రిన్సిపల్ ద్వారానే కిడ్నాప్‌చేయడం జరిగిందని, అతన్ని ఎముకలు విరిగేలా కొట్టిపారేశారని ఆరోపించారు. ఆ విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఐదు రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఎవరూ పట్టించుకోలేదని దీనంతటికి కారణమైన ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంజయ్, శ్రవణ్, వరుణ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

త్రీ ఆర్స్ పాఠశాల పరిశీలన


పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

టేక్మాల్ , జనవరి 4 , మనం న్యూస్ ః విద్యార్థుల్లో దాగి ఉన్న విషయ పరిజ్ఞానాన్ని పెంపోందించడానికి త్రిఆర్స్ ప్రోగ్రామ్ మండలంలో సత్ఫలితాలు సాదించిందని రాష్ట్ర పరిశీలకుడు భానుప్రకాష్ పేర్కోన్నారు.గురువారం మండల కేంద్రమైన టేక్మాల్ ప్రాథమిక పాఠశాలతో పాటు తంపులూర్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిఆర్స్ ప్రోగారమ్ ప్రారంభం నుండి చివరి వరకు జరిగిన పరీక్ష ఫలితాలను పరిశీలించారు.ఈ ప్రోగ్రామ్ ద్వారా విధ్యార్థుల్లో నైపుణ్యం పెంపోందుతుందన్నారు.అనంతరం విధ్యార్థులకు సంబదించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.త్రిఆర్స్ ప్రోగామ్ పై ఉపాద్యాయులతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింలు , ప్రదానోపాద్యాయులు దుర్గమ్మ , వహీద్ పాషా , ఉపాద్యాయులు రమేష్ , రేణుకా తదితరులున్నారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణఖేడ్, జనవరి4, మనం న్యూస్ః2018 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఖేడ్ తాలుకా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక కాశీనాథ్ ఆలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సంగారెడ్డి, సంఘం బాధ్యులు సంగారెడ్డి, మానిక్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పండరిరెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బసిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఘధుసూధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, అశోక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్‌రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

కొమురవెల్లి, జనవరి 4, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు బి. ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం రోజున మండల కేంద్రంలో మత్స్యకార్మిక సంఘం నాయకులు టిమాస్ ఫోరం నాయకులు తేలు ఇస్తారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసాద్ మాటాడుతూ రాష్ట్రంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన ప్రభుత్వం నామమాత్రంగా పంపిణీ చేసి చేతులు దులుపుకుందని, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తానని చెప్పి, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, కేజి టు పిజి వరకు ఉచిత వైద్యం అందిస్తామని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, ప్రతి పేద కుటుంబానికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేస్తామని ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడతో పరిపాలన సాగుతుందని, ప్రాజెక్టుల పేరుతో బలవంతపు భూ సేకరణ చేపడుతుందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, దళితులకు, నిరుద్యోగులకు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల


మాట్లాడుతున్న టిమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు బి. ప్రసాద్

పరిష్కారానికి టిమాస్‌గా ఏర్పడి ప్రజా సామాజిక సంఘాల సమస్యలే ఎజెండాగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తనాది భాస్కర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, తాడూరి మల్లేశం, బద్దిపడిగ కృష్ణారెడ్డి, దేవ కుమార్, తేలు మల్లేశం, చక్రపాణి, యాదగిరి, ఆగంరెడ్డి, కృపాకర్, సాయిలు, కృష్ణ, ప్రసాద్, ఈశ్వర్ పాల్గొన్నారు.

అటవీ సంపదను రక్షించాల్సిన అధికారి భక్షకుడైతే

- ఖేడ్‌లో బీట్ అధికారి కలప వ్యాపారం
- జిల్లా అధికారుల సమాచారంతో ఇంటిపై దాడులు


అటవీశాఖ అధికారి శంకర్ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న టేకు చెక్కల ఆటోతో ఫారెస్ట్, పోలీస్ అధికారులు

నారాయణఖేడ్, జనవరి4, మనం న్యూస్ఃఅటవీ సంపదను రక్షించేందుకు విధులు నిర్వహించాల్సిన అటవీశాఖ అధికారే అక్రమ సంపాదనకు ఆశపడి అక్రమ కలప వ్యాపారం చేస్తూ అటవీశాఖ, పోలీస్‌శాఖ అధికారులకు పట్టుబడిన వైనం ఖేడ్‌లో చోటు చేసుకుంది. నిరంతరం అటవీ సంపదను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ అధికారులకు బైక్‌లను సైతం అందించి జాతీ సంపదను దొంగల బారి నుంచి రక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫారెస్టు బీట్ అధికారి కలప వ్యాపారం చేస్తూ అడ్డంగా దొరికిపోయిన సంఘటన గురువారం ఖేడ్‌లో సంచలనం సృష్టించింది. ఖేడ్ సబ్‌రేంజ్ అటవీశాఖ కార్యాలయంలో ఖేడ్ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్ గతం నుంచి సామిల్ యజమానుల వద్ద, కార్పేంటర్ దుకాణాల యజమానుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. తిన్నింటి వాసాలు లెక్క పెట్టినట్లు శాఖలో పని చేస్తూనే నన్నెవరూ పట్టుకోరూ అనే దైర్యంతో విచ్చల విడిగా టేకు చెట్లను నరికించి చెక్కల రూపంలో తయారు చేసి తన ఇంటి నుంచి వ్యాపారం చేస్తున్నడన్న ఆరోపణలు గతం నుంచి శంకర్‌పై ఉన్నాయి. గురువారం జిల్లా అటవీశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఖేడ్ అటవీశాఖ సబ్‌రేంజ్ అధికారి గణేష్, పోలీస్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నరేందర్‌లు ఏకకాలంలో శంకర్ ఇంటిపై దాడులు నిర్వహించారు. అదే సమయంలో శంకర్ ఇంటి నుంచి టీఎస్ 15యూసీ 1553 ట్రాలీ ఆటోలో టేకు చెక్కలు బసవేశ్వర చౌరస్తాలోని మల్లయ్యచారి కార్పేంటర్ దుకాణంకు తరలిస్తుండగా పట్టుకున్నారు. అనంతరం శంకర్ ఇంటిపై దాడి నిర్వహించగా గదిలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు చెక్కలు లభించాయి. అనంతరం ఇంటిలోని ప్రతి గదిని తనిఖీ నిర్వహించగా ఒక గదికి తాళం వేసి ఉండడంతో అనుమానంతో గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి గణేష్ మాట్లాడుతూ అటవీశాఖలో బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శంకర్ ఇంటి నుంచి విలువైన టేకు చెక్కలు తరలివెళ్తున్నాయన్న జిల్లా అధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 218 టేకు చెక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న టేకు చెక్కల విలువ సుమారు రూ.30,224 ఉంటుందన్నారు. అనుమానంతో మరో గదిని సీజ్ చేయడం జరిగిందన్నారు. దొరికిన టేకు చెక్కలను స్వాధీనం చేసుకొని అటవీశాఖ కార్యాలయానికి తరలించి శంకర్‌పై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హరితహారం పేరుతో అడవులను రక్షించితేనే రాష్ట్ర భవిష్యత్ అని వందల కోట్ల రూపాయలు మొక్కల పెంపకానికి ఖర్చు పెడుతుంటే మరోపక్క అడవిలోని విలువైన చెట్లనే కాకుండా అటవీ సంపదను రక్షించాల్సిన అధికారి చాపకింద నీరులా అక్రమ సంపాదనకు ఆశపడి శాఖ కళ్లు కప్పి టేకు లాంటి విలువైన చెట్లను నరికి వేయించి వ్యాపారం నిర్వహిస్తుండడంతో భవిష్యత్‌లో అడవుల పరిస్థితి ఏమిటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. సంఘటన తెలుసుకున్న విలేకరులు కవరేజ్‌కు వెళ్లగా బీట్ అధికారి శంకర్ సమాచారాన్ని సేకరిస్తున్న 99టీవీ విలేకరిపై ఆసిఫ్‌పై చిందులు తొక్కడమే కాకుండా అంతు చూస్తానంటూ బెదిరించాడు. సమాజంలో విలువైన వ్యక్తిగా జీవిస్తూ అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్న శంకర్‌ను సంబంధితశాఖ అధికారులు ఏవిధమైన శిక్ష విధిస్తారో వేచి చూడాల్సిందే. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు శ్రీనివాస్, కిరణ్, పోలీస్ సిబ్బంది సాయిలు, రమేష్,పాల్గొన్నారు.


గదిలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు చెక్కలు

పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి : పీడీఎస్‌యు డిమాండ్

సిద్దిపేట టౌన్, జనవరి 4, మనం న్యూస్ః కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో స్కాలర్‌షిప్‌లు బకాయిలుగా ఉండడం సిగ్గుచేటని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి కిషోర్, ఎస్‌వి శ్రీకాంత్‌లు అన్నారు. గురువారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సిద్దిపేట కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయడంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ అంబేద్కర్ చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు విద్యా ర్థులతో ర్యాలీగా వెళ్ళి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాల యంలో సూపరిండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులపక్షం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపకార వేతనాలను విడుదలయ్యేలా చూడాలని, అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో అర్ధమవుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న 17 వందల కోట్లు విడుదల చేయాల ని డిమాం డ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా సహాయ ు కార్యదర్శి కె.ఎస్. అనిల్, జిల్లా వైస్ ప్రెసిడెం ట్ కొంపల్లి విజయ్ కుమార్, కోటాని తిరుప తి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పిడిఎస్‌యు నాయకులు

పేలిన గ్యాస్ సిలిండర్





గజ్వేల్, జనవరి 4, మనం న్యూస్ః ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన గజ్వేల్ మండలం దిలాల్‌పూర్ గ్రామంలో గురువారం రోజు ఉదయం చోటుచేసుకుంది. దిలాల్‌పూర్ గ్రామానికి చెందిన మద్ది రాజిరెడ్డి ఇంట్లో ఉదయం వంట చేసిన అనంతరం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలు, టివి తదితర సామాన్లు కాలిపోగా నిత్యావసర సరుకులు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో ప్రాణాపాయం తప్పింది. దీంతో గ్రామంలో పెను ప్రమాదం తప్పిందని, సిలిండర్ పేలడంతో చుట్టు ఎక్కల వారు భయభ్రాంతులకు గురై అగ్నిమాపక కేంద్రాన్ని సమాచారం అందించారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

ఉచిత వైద్య శిబిరం



వెద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గజ్వేల్, జనవరి 4, మనం న్యూస్ః ఆరోగ్యప్రదమైన తెలంగాణ ప్రభుత్వం కావాలని గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ప్రభుత్వ పరంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని టీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజు గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో అహ్మదీపూర్ గ్రామంతోపాటు పిడిచెడ్, దిలాల్‌పూర్, శేరిపల్లి, కొల్గూరు గ్రామాలకు చెందిన సుమారు 350 మందికి వైద్య సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కోఆప్షన్ సభ్యుడు హైమద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్, నేతలు నిజాం, లింగం, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో సావిత్రిబాయి పూలే 187వ వేడుకలు

జహీరాబాద్, జనవరి 04, మనం న్యూస్.. మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సామాజిక వేత్త సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినంగా అధికారికంగా ప్రకటించాలని టీ మాస్ ఫోరం నాయకులు ఎస్.మహిపాల్, మార్కుబాబులు అన్నారు. బుదవారం నాడుసావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ ఫోరం నాయకలు కమల్, నాగేష్, సలీమోద్దిన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో....

జహీరాబాద్ పట్టణంలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో బుదవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు ఎ.అవినాష్ మాట్లాడుతూ యువత సావిత్రీబాయిని నిధర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, నవీన్, సలీమ్, అలీమోద్దిన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాటలకే పరిమితమైన టీఆర్ఎస్

- **చేతల్లో లేని అభివృద్ధి**



గ్రామస్థులతో ముచ్చటిస్తున్న చెరుకు ముత్యంరెడ్డి

మిరుదొడ్డి, జనవరి 4, మనం న్యూస్ః కాంగ్రెస్ హయాంలో జరిగినటువంటి అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వంలో జరగడం లేదని మాజీ మంత్రి చెరుకుముత్యంరెడ్డి ఆరోపించారు. గురువారం ఆత్మీయపలకరింపు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలో కార్య కర్తలను కలిసి ప్రజలతో మమేకమై వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన నిధులు, మన నియామకాలు మనకు వసాయనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మాట లకు పరిమితమై ప్రజలను మోసం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇండ్లు నిర్మించుకోవడానికి ఒక్కో ఇంటికి రూ. 1.5 లక్షల చొప్పుని నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభు త్వం డబుల్ బెడ్రూంల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నా రు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తాన ని చెప్పినప్పటికీ మండల పరిధిలోని లింగుప ల్లి గ్రామంలో ఉన్న ఏ ఒక్క దళితు నికి భూమి ఇవ్వలేదన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాల్సిందిపోయి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రజ ల పక్షాన నిలబడి ప్రజ ల సమస్యలు తీర్చడం కోసం వారి పక్షాన నిలబడి ఆందోళన కార్యక్ర మాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు అల్వాల కిష్ట య్య, నేరెండ్ల భూమా గౌడ్, చెప్యాల రాజుతోపాటు లింగుపల్లి గ్రామసుథులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

డబుల్ నిర్మాణాల్లో సిద్దిపేట జిల్లా ముందంజ

- **ఇప్పటికే 1630 ఇండ్లు లబ్ధిదారులకు అందజేత**
- **మిగితావి జూన్‌లోపు పూర్తి**
- **జిల్లా నోడల్ అధికారి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు**



డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న నోడల్ అధికారి

దుబ్బాక, జనవరి 4, మనం న్యూస్ః డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా ముందుందని జిల్లా నోడల్ అధికారి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రోజున దుబ్బాకలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. సిద్దిపేట జిల్లాకు 11 వేల ఇండ్లు మంజూరు కాగా 9 వేల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 1630 ఇండ్ల ను నిరుపేద కుటుంబాలకు అందించామన్నారు. 2500ల ఇండ్లు ప్లాస్టరింగ్‌తోపాటు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. మిగితావన్నీ జూన్‌లో పూర్తి చేసి నిరుపేదలకు అందిస్తామన్నారు. డబు ల్‌బెడ్ రూం నిర్మాణాలు రూ. 600 కోట్లతో ప్రతిపాదనతో ప్రారంభం కాగా రూ. 299 కోట్లు నిర్మాణానికి ఉపయోగించామన్నారు. వీటన్నింటిని నిరుపేదలందరికి అందించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో అధికారుల పర్యవేక్షణలో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం రవిందర్, ఏఎంసి చైర్మన్ గుండెల్లి యెల్లారెడ్డి, వైస్ చైర్మన్ నారాగౌడ్, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి, మల్లాయపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్, టీఆర్ఎస్ నాయకులు పడాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీవ్యవస్థ సులభంగా ఉండాలి





రేషన్ ధాన్యం నిల్వ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎస్ఓ

- **డీఎస్ఓవెంకటేశ్వర్లు**

దుబ్బాక, జనవరి 4, మనం న్యూస్ః ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత సు లభతరం చేసేందుకు, ప్రజలకు అతి త్వరగా నాణ్యమైన బియ్యాన్ని అందిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డిఎస్ ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారంనాడు దుబ్బాక మార్కెట్ యార్డులో రేషన్ ధాన్యం నిల్వ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మిల్లర్లు మిల్ చేసి ఇచ్చిన ధాన్యాన్ని ఇంతకుముందు సిదిపేట, అక్కారం నుండి తీసుకొని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి, అక్కడి నుండి సరఫరాచే యబడేదిగా ఉండే దన్నారు. కానీ నేడు ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరిం చేందుకు ఆయా నిర్ణీత ప్రదేశాల్లోనే ధాన్యం నిల్వ కేంద్రాలను ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో దు బ్బాక, హుస్నాబాద్‌లలో ధాన్యం నిల్వ కేంద్రాలను ఏ ర్పాటు చేయడం జరి గిందన్నారు. రైస్ మిల్లర్లు అందించే రా రైస్‌ను ఇక నుండి దుబ్బాకలోని ధాన్యం నిల్వ కేంద్రంలోనే ని ల్వఉంచి ఇక్కడి నుండే నేరుగా ప్రజా పంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేయ డం జరుగుతుందన్నారు. దీనిద్వారా రవా ణా భారం తగ్గడంతో పాటు రైస్ మిల్లర్లకూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం రవిం దర్, గోడౌన్ ఇంచార్జ్ అజారొద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుం డెల్లి యెల్లారెడ్డి, వైస్ చైర్మన్ నారాగౌడ్, డైరెక్టర్‌లు అస్క రవి, శ్రీనివాస్‌గౌడ్, నర్మెట కిష్టారెడ్డి, రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందు, జిల్లా నాయకు లు కాపర్తి కృష్ణ మూర్తి,శివశంకర్,ఆంజనేయులు, చంద్ర శేఖర్, కామర్స్ ఆఫ్‌ఛాం బర్స్ అధ్యక్షుడు చింత రాజు, వ్యాపారవేత్తలు విశ్వం, నల్ల శ్రీనివాస్, రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మంద లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్రతేక తరగతులు

న్యాల్‌కల్, జనవరి 04, మనం న్యూస్ః పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని ఉద్దేశంతో పదవతరగతి విద్యార్థులకు ప్రతేక తరగతులను నిర్వహిస్తునట్లు రేజింతల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లావన్య తెలిపారు. పాఠశాలలో సాయంత్రం ప్రతేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ పదవ తరగతి దిశ చాల కీలకమైనదని అన్నారు.

విద్యార్థులు మంచిగా చదువుకోని పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. చదువును కష్టంగా కాకుం డా ఇష్టంగా చదవాలని అన్నారు, తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి, డిప్యూటీ స్పీకర్

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి హరీశ్‌రావు

జగదేవ్‌పూర్, జనవరి 4, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల పరిధిలోని టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు ఆలేటి సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం రోజున మంత్రి హరీష్‌రావు, ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. అనంతరం వారు క్యాలెండర్‌ను చూసి టీఆర్ఎస్ తరుపున క్యాలెండర్ ఆవిష్కరించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, జెడ్పీటిసి రామచంద్రం, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండ రంగారెడ్డి, దేవి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.




కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని ఆలయంలో ఏసీపీ

మల్లన్నను దర్శించుకున్న ఏసీపీ మహేందర్

కొమురవెల్లి, జనవరి 4, మనం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని హుస్నాబాద్ ఏసిపి మహేందర్ గురువారం రోజున మల్లన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం ఏసిపి మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ సారయ్య, ఆలయ సిబ్బంది నీల శేఖర్, కొత్త శ్రీనివాస్ ఉన్నారు.

టీఎస్ఐఐసీ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే

- ఐలా చేపట్టే కార్యక్రమాలపై ఆరా
- ఖాళీగా ఉన్న పారిశ్రామిక స్థలాలు ప్రజాప్రయోజనాలకు కేటాయించాలి
- రోడ్డు మధ్యలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్ చెరు న్యూస్ (04 మనం న్యూస్): టీఎస్ఐఐసి అధికారులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సివిల్ ఛీఫ్ ఇంజనీర్ లక్ష్మికాంత్ రెడ్డి, జోనల్ మేనజర్ రేవతి భాయి, కమీషనర్ జనార్ధన్, డిప్యూటి జోనల్ మేనేజర్ సంతోష్ లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో ఐలా ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అంబేద్కర్ కాలనీ నుండి వెంకటేశ్వర థియేటర్ వరకు నిర్మాణం అవుతున్న రోడ్డు మధ్య నుండి డివైడర్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని వారితో చెప్పారు. పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని ఖాళీగా ఉన్న టీఎస్ఐఐసి స్థలాలను ప్రజా అవసరాల కోసం ఉపయోగపడేలా చూడాలన్నారు. అక్కడి టీఎస్ఐఐసి భూముల్లో 9 చెరువులు ఉంటాయని, ఆ స్థలాలను ప్రజా అవసరాల కోసం ఉపయోగించడంతో పాటు, చెరువులను సైతం అభివద్ధి చేసుకోవచ్చని వివరించారు.



విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్సీ

పేద విద్యార్థినికి ఎమ్మెల్సీ ఆర్థిక సహాయం

- మాట నిలబెట్టుకున్న భూపాల్ రెడ్డి

రామచంద్రాపురం న్యూస్ (04 మనం న్యూస్) : రామచంద్రాపురం పరిధిలోని ఎల్.ఐ.జిలో జరిగిన ఓ కార్య క్రమంలో పేద విద్యార్థికి ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. బెల్ టౌన్ షిప్లోని జ్యోతి విద్యాలయంలో చదువుతూ పీజులు కూడా కట్టలేని స్థితిలో ఉన్న కె. శ్రావ్య అనే విద్యార్థినికి ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి 22వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు తాను ముందుంటానని, గతంలో ఇచ్చిన మాట ప్రకారమే నిరుపేద విద్యార్థిని శ్రావ్యకు 22వేల రూపాయలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు

ఖాళీ ప్రదేశాల్లో అందమైన రంగవల్లులు

- పరిశుభ్రతను పెంచే కార్యక్రమం
- పాల్గొన్న కార్పొరేటర్
- బహిరంగ మలమూత్ర విసర్జనకు చెక్ పెట్టే ప్రయత్నం



రంగవల్లులు వేయిస్తున్న కార్పోరేటర్

రామచంద్రాపురం న్యూస్ (04 మనం న్యూస్) : రామచంద్రాపురం 112 డివిజన్లోని ఎస్.ఎన్ కాలనీలో సండేమార్కెట్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయడం వల్ల ఆ ప్రాంతం అంతా అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. అంతేకాకుండా దుర్వాసన వెదజల్లు తుండటంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన ఙూ112 డివిజన్ కార్పోరేటర్ తొంట అంజయ్య, స్వచ్ఛ సర్వేక్షన్లో బాగంగా ఖాళీ ప్రదేశాల్లో జీహెచ్ఎమ్సి పారిశుధ్య సిబ్బందితో అందమైన రంగవల్లులు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని తెలిపారు. అయితే సండేమార్కెట్ వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో చాలా మంది మలమూత్ర విసర్జనలు చేస్తున్నారని దీని వల్ల పరిశుభ్రత కొరవడుతుందని అన్నారు. ఇకపై మూత్ర విసర్జన చేయకుండా ఆయా ఖాళీ ప్రదేశాల్లో రంగవల్లులు వేయించామని, ఇకపై ఖాళీ ప్రదేశాల్లో ఎవరూ మూత్ర విసర్జన చేయవద్దని సూచించారు. స్వచ్ఛతను పెంపొందించే కార్యక్రమాలు ప్రజలు బాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది ప్రవీన్, కష్ణ, శ్యామ్, చంద్రకళ, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఎక్సైజ్ అధికారుల ముమ్మర తనిఖీలు

- రేగోడ్ సంగీత వైన్స్‌లో రికార్డుల పరిశీలిన
- సీఐ గోపాల్




కళ్ళు దుకాణాన్ని, సంగీత వైన్స్‌ని తనిఖీ చేస్తున్న అధికారులు

రేగోడ్ , జనవరి 4 , మనం న్యూస్ : డిప్యూటి కమిషనర్ కెబి.శాస్త్రి , సుపరిండేంట్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మెరకు రేగోడ్ మండలంలో గురువారం ముమ్మరంగా తనిఖిలు నిర్వహిం చామని మెదక్ ఎక్సైజ్ సిఐ గోపాల్ అన్నారు.అనంతరం రేగోడ్‌లోని సంగీత వైన్స్‌లో పలు రికార్డులను పరిశీలించావన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాటు సారా , గంజాయి ,కల్తి మద్యం , మత్తు పదార్థాలు తదితర వంటివి విక్రయించిన , కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని వారు అన్నారు.సంక్రాంతి పండుగ ఉన్నందున తనిఖిలు ముమ్మరంగా చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎక్సైజ్ ఎస్సై యాదగిరి , సిబ్బంది ప్రభాకర్ , ముజిబ్ , దేవరాజ్ , శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్వీ నాయకులు
- మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్ష



శుభాకాంక్షలు తెలుపుతున్న టిఆర్ఎస్వీ నాయకులు

పటాన్ చెరున్యూస్ (04 మనం న్యూస్) : టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు వేడకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును టిఆర్ఎస్వి పటేల్ గూడ మండల అధ్యక్షులు జాయ నవీన్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందించిన పుట్టిరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం జాయ నవీన్ మాట్లాడుతూ ప్రజలకు తనవంతుగా అనేక సేవలు చేస్తూ, రాజకీయాల ద్వారా పేదవారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో శంభీపూర్ కష్ణ, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు వెంకటేశం గౌడ్, శివ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.